101957

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 101957 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H. 92

గోలకొండ పత్రిక చందాలేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా కాపీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి: 19 సంచిక: 73 ** హైదరాబాదు, ఆదివారం 20-3-1966 ** 6 పేజీలు 10 పైసలు

రు. 20 కోట్ల సుగంధద్రవ్యాల ఎగుమతి

ఎర్నాకులం, మార్చి 19

1965లో భారత ప్రభుత్వం రు. 20.2 కోట్ల విలువచేసే 57081 టన్నుల సుగంధ ద్రవ్యాలను ఎగుమతి చేసింది. 1964లో భారత దేశం ఎగుమతి చేసిన సుగంధ ద్రవ్యాల విలువ రు. 15.2 కోట్లేను, పసుపు అల్లం మిరియాలు యేలకులు ఇతర మసాలా ద్రవ్యాలు ఎగుమతి చేయబడినవానిలో చేరి ఉన్నాయి.

మందకొడిగా సాగుతున్న రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి

ప్రభుత్వ పారిశ్రామిక విధానాలపై శాసనసభలో పలువురు సభ్యుల తీవ్ర విమర్శ

హైదరాబాద్, మార్చి 19

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సమస్య నేడు శాసన సభలో ప్రధాన చర్చనీయాంశంగా పరిణమించింది.

పారిశ్రామికాభివృద్ధి మందకొడిగా సాగుతున్నందుకు ప్రతిపక్షాలవారు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

పారిశ్రామికాభివృద్ధిలో అసమానతలు తొలగించుటకు వీలుగా పరిశ్రమల విశేషీకరణ అరగాలనీ లైసెన్సులు పొందినవారు సత్వరం పరిశ్రమలను ఏర్పాటుచేసేట్లు చూడాలని ప్రతిపక్షాలు సూచించాయి.

చర్చలో ఒక సందర్భంలో కలుగజేసుకొని మాట్లాడుతూ కొన్ని రాష్ట్రాలు పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు ఎచ్చట ఎర్పరచినా శీఘ్రగతిన అభివృద్ధి పథంలో పయనించగలుగుతున్నాయనీ దురదృష్టవశాత్తూ ఆశక్తి మన రాష్ట్రానికి లేకపోయిందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

ప్రతిపక్షాలు సూచించినట్లు హైదరాబాద్, విశాఖపట్నం వంటి పట్టణాలలోనే కాక పరిశ్రమలు వివిధజిల్లాలలో ఉన్న సహజ సంపదలనుబట్టి విశేషీకరించాలని ముఖ్యమంత్రి అన్నారు.

వస్త్రాల మిల్లుల ఏర్పాటుకు లైసెన్సులు తీసుకొన్నవారు, వాటిని ఏర్పరచవందుకు లైసెన్సులను రద్దు చేశామని చెప్పారు. రెండు పార్టీలు రాష్ట్రములో సిమెంటు కర్మాగారాలను ఏర్పాటుచేస్తామంటున్నాయనీ, వాటికి లైసెన్సులిమ్మని రాష్ట్ర ప్రభుత్వము కేంద్రాన్ని కోరిందనీ ముఖ్యమంత్రి వివరించారు.

ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానము చెబుతూ 1965-66వ సంవత్సరములో 17 పరిశ్రమలు ఏర్పాటు చేయబడినవనీ, ఇవి ఈ సంవత్సరము ఉత్పత్తి ప్రారంభించాయనీ ముఖ్యమంత్రి చెల్లడించారు. మరొక 15 పరిశ్రమలు ఈ సంవత్సరమే ఏర్పరచబడుతాయనీ, అవి ఈ ఆర్థిక సంవత్సరములోనే ఉత్పత్తిని ప్రారంభిస్తాయని తామాశిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

కడపజిల్లా యర్రగుంట్లలో సంవత్సరానికి రెండు లక్షల టన్నుల సిమెంటును ఉత్పత్తి చేయగల కర్మాగారాల ఏర్పాటుకు కేంద్రము అనుమతించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

శాసన సభలో మరొక ప్రశ్నకు సమాధానము చెబుతూ, 1962-63వ సంవత్సరములో నేత సహకార సూలు మిల్లు రూ. 58,857 ఖరీదు చేసే పనిముట్టాని కొన్నదనీ అమ్మివారని ముఖ్యమంత్రి చెల్లడించారు. అదే సంవత్సరములో మిల్లు 25,80,693 రూపాయల పనిముట్టాని కొన్నదనికూడా ముఖ్యమంత్రి చెప్పారు. ఈమిల్లు 20, 28 32 నంబర్ల సూలు 1962-63వ సంవత్సరములో ఉత్పత్తి చేసింది.

మూడవ ప్రణాళికా కాలములో ఏర్పాటు చేయుటకుగాను 218 మూలు మిల్లుల లైసెన్సులు ఇచ్చామనీ, వాటిలో ఒక దానిని లైసెన్సుదారు శాంక్షనులు చేసుకొన్నారని, 7మిల్లులు ఉత్పత్తి ప్రారంభించాయనీ, ఇవి కర్నూలు, అనంతపురం,విశాఖపట్నం, ఆదిలాబాదు, మహబూబ్ నగరు, వెల్లూరు, హైదరాబాద్ జిల్లాలలో జిల్లాకొకటి చొప్పున ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు.

మిగిలిన మిల్లులకు గత సెప్టెంబరులో మాత్రమే లైసెన్సులు ఇచ్చామనీ చెప్పారు. 1965లో లైసెన్సులు పొందిన మిల్లులలో ఎనిమిది ఈ సంవత్సరము ఉత్పత్తి ప్రారంభించగలవన్నారు.

కొత్తగూడెం ఎరువుల కర్మాగారం ఏర్పాటులో జాప్యము జరుగుతున్నందుకు పలువురు సభ్యులు తీవ్రముగా విమర్శించారు. ఈవిమర్శలకు సమాధానము చెబుతూ, ఈ కర్మాగారపు లైసెన్సుదారు శ్రీ ఖాసూ ప్రసాద్ అమెరికాతో సహకార ఒప్పందము చేసికొనుటకు త్వరలో అమెరికా పోనున్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

మూలు మిల్లులు, రసాయన కర్మాగారాలు, భారీ విద్యుత్పరికరాల కర్మాగారము, మెషిన్ టూల్సు కర్మాగారము, చక్కెర ఫ్యాక్టరీల యంత్రాల కర్మాగారము ఉత్పత్తి ప్రారంభించాయనీ, మందులు, రసాయన పదార్థాలు, ఎరువులు, వస్త్రాలు, ఎలక్ట్రోనిక్సు వెల్డింగు కర్మాగారాలు త్వరలో ఉత్పత్తి ప్రారంభిస్తాయని చెప్పారు.

ఎరువుల కర్మాగారము ఏర్పాటు విషయములో చాలా కాలవ్యవధి జరిగిందని ముఖ్యమంత్రి చెప్పుతూ ప్రారంభ దశలో ఉండే ఇబ్బందులు అధిగమించ బడ్డాయి. గనుక త్వరలో కర్మాగారము ఏర్పాటు చేయబడుతుందనీ హామీ ఇచ్చారు.

పరిశ్రమలశాఖ సర్వే

1959వ సంవత్సరం పరిశ్రమలు, వాణిజ్యశాఖవారు పెద్ద, మధ్యతరగతి లము, ఖాదీ-గ్రామీణపరిశ్రమల సర్వే జరిపినదనీ, నేడు శాసనసభకు సమర్పించిన పత్రంలో ముఖ్య మంత్రి వివరించారు.

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్సు సంస్థవారు 1961లో ఒక సర్వే జరిపారనీ, కేంద్రప్రభుత్వ లఘు పరిశ్రమల ఇన్స్టిట్యూట్ వారు సర్వే జరిపారనీ, 1965 లో అఖిల భారత ఉత్పత్తిదారుల సంస్థవారు ఒక సర్వే జరిపారనీ ఈపత్రంలో ఉదహరించారు.

వరంగల్లు, శ్రీకాకుళం, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, చిత్తూరు, నిజామాబాదు, కర్నూలు, మెదక్, గుంటూరు, అనంతపూరు, జిల్లాలలో సర్వేలు జరిగాయనీ. ఇచ్చటపరిశ్రమల ఏర్పాటుకుగల వనరుల దర్యాప్తు జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు.

రాష్ట్రనాల్గో తరగతి ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 19

రాష్ట్రవాల్గోతరగతి ఉద్యోగుల సంఘం ప్రసిడెంటు శ్రీ వి. భ్రదయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మదు యిస్మాయిలు ఇలా ప్రకటిస్తున్నారు-

రాష్ట్రసంఘాల కార్యాచరణసమితి తీర్మానము ననుసరించి ది 28-3-66 తేదీన స్విట్ వర్క్ డే (పనినిలుపుదల దినము) కార్యక్రమములో పాల్గొని మరియు ది22-3-66తేదీన ఉపాధ్యాయ కార్యక్రమములోకూడ పాల్గొని ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను నెరవేర్చుటకు ఎన్నికష్టములైన ఎదుర్కొని పైమూడుఉమ్మడి కార్యక్రమములో రాష్ట్రంలోఉన్న 55వేలవాల్గోవ తరగతి ఉద్యోగులుపాల్గొని మాకన అధ్యాయాన్ని కల్గించవలెనని ప్రార్థించుచున్నాము. మరకనీసకోర్కెల నెరవేర్చుటకై ప్రభుత్వము చూపుచున్న వైఖరికివిరాళకెందుతూ కనీసకోర్కెం సాధనకొరకై (అవగా కేంద్రప్రభుత్వ ఉద్యోగులకరువుభత్యంతో సమానంగా కరువుభత్యమున్నూ మరియు పిటిఅల వెన్సున్నూ పొందుటకు) ఈఉద్యమం ఎంతైనా అవసరమున్నది. కాబట్టి అన్ని కార్యాచరణ సమితి తీర్మానములను రాష్ట్రసంఘ కార్యవర్గ తీర్మానములను తప్పక అమలుపరచి పైకార్యక్రమములను సోదరసంఘములతో సహకరిస్తూ పాల్గొని జయప్రదము చేయవలెనని కోరుచున్నాము"

సింగరేణి బొగ్గు గనుల ఉత్పత్తి

కొత్తగూడెం, మార్చి 19

సింగరేణి బొగ్గుగనులలో 1966 వ సంవత్సరం ఫిబ్రవరి మాసంలో 8,61,958.9 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. 1965 ఫిబ్రవరిలో 8,50,968.8 టన్నులు, ఈ సంవత్సరం జనవరి మాసంలో 8,96,685.6 టన్నులు ఉత్పత్తయినది.

మార్చి 22న రాష్ట్ర ఉద్యోగుల ఊరేగింపు

హైదరాబాదు, మార్చి 19

ప్రభుత్వ శాఖలలోని పారిశ్రామిక కార్మికుల సంఘాలు, యన్. జి. వోలు, రాష్ట్ర ఉపాధ్యాయులు, నాలుగోతరగతి ఉద్యోగుల సంయుక్త చర్యా సంఘం 22మార్చి 1966 న ఐక్య ప్రదర్శనలు జరపడానికి నిశ్చయించింది.

ఐక్యచర్యాసంఘం ఆధ్వర్యంలో ఈ ఉద్యోగుల ఊరేగింపు ముషీరాబాద్ మండి బయలుదేరి మింట్ కాంపౌండు, అప్జల్ గంజ్, చంచల్ గూడా, గాంధీ భవన్ లగుండా వచ్చి గాంధీభవన్ వద్ద బహిరంగసభగా ఏర్పడగలదు.

ఈ సభకు రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శ్రీ ముత్యాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు. యన్. జి. వోల సంఘం ప్రెసిడెంటు శ్రీ శ్రీరాములు పి. ఐ. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ మక్దూం మొహిద్దీన్ హెచ్. ఎమ్. యస్. శ్రీ రెండిన శ్రీ గోవిందాచారి, హెచ్. యమ్. పి-కి రెండిన శ్రీ నర్సింహ్మారెడ్డి ఈ సభలో ఉపన్యసించగలరు.

కేంద్ర ఉద్యోగులతో సమానముగా తమకు కూడా కరువుభత్యాన్ని పొందించడానికి ఉద్యోగులందరు ఐక్య ఆచరణతో ఈ ఊరేగింపు విజయవంతం చేయవలసిందని సంయుక్త అత్యాచరణ సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

ఉత్తరప్రదేశ్ గ్రామస్థులకు తుపాకుల సరఫరా

లక్నో, మార్చి 19

బందిపోటు దొంగలను, మూకదోపిడీలను ప్రతిఘటించటానికి, ముప్పుండు ఆటువంటివి జరగకుండా చేయటానికి, గ్రామీణ ప్రాంతాలవారికి తుపాకి ముదుగుండు లైసెన్సులను మంజూరు చేయవలసిందిగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జిల్లా అధికారులకు ఉత్తర్వులు పంపినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

శాంతి భద్రతలను పరిరక్షించేందుకు గాను ప్రతిగ్రామానికి మూడునాలుగు తుపాకులు సరఫరా చేయవలసిందిగా జిల్లా అధికారులను రాష్ట్రప్రభుత్వము ప్రత్యేక సర్క్యులర్లద్వారా ఆదేశించింది. గ్రామీణ సంఘాల ద్వారా గ్రామస్థులకు తుపాకి శిక్షణ, తుపాకి లైసెన్సులు లభించేట్లు గూడా చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. (యు. పి. యస్.)

ఉద్యోగుల పని విరమణోద్యమం

19 వ సాధారణ సభ్యుల సమావేశం: 22 న గాంధీభవన్ లో ప్రదర్శనం

హైదరాబాదు, మార్చి 19

మార్చి 28వ తేదీన అంతా పనివిరమణ ఉద్యమంలో పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్ ఉద్యోగుల సంఘంఅధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ శాసనసభ తెలిస్లేచరు సెక్రెటేరియట్ ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

నిన్న ఆసెంబ్లీ మైదానంలో ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ చంద్రశేఖర్ కరువుభత్య సమస్యపై సాగుతున్న ఈ ఉద్యమంలో సెక్రెటేరియట్ ఉద్యోగులు ఆదర్శాన్ని పాటించాలని విజ్ఞప్తి చేశారు.

సెక్రెటేరియట్ అసోసియేషన్, హైదరాబాదు యన్. జి. ఓల సంఘ సాధారణ సభ్యుల సమావేశం మార్చి 19వతేదీన సాయంత్రం ఐదుగంటలకు పబ్లిక్ గ్రంథాలయ భవనాలలో జరుగుతుంది.

మార్చి 22వతేదీన గాంధీభవనంలో ఉద్యోగుల ప్రదర్శనం జరుగుతుంది.

పశ్చిమజావాలో 77వేల మందికి నిరాశ్రయత

సింగపూరు, మార్చి 19

కొండచరియలు కూలివడటమువల్ల పశ్చిమ జావాలో లాండ్ అట్ పట్టణ సమీపంలో 77 వేల మంది నిరాశ్రయులయినారని జకార్తా రేడియో నేడు ప్రకటించింది.

పరిశ్రమల స్థాపనకు అనువగు స్థలాలను అభివృద్ధి పరచాలి

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య సలహా

హైదరాబాదు, మార్చి 19

ప్రభుత్వం సోషలిస్టుసమాజ వ్యవస్థను యేర్పాటు చేయాలని ఉద్దేశిస్తున్న గడచిన కొన్ని సంవత్సరాలలో ధనికులుగాను బీదవారు, ఇంకా బీదవారుగాను తయారవుతున్నారన్న విమర్శలు పదేపదే చేయబడుతున్నవని ఈ విమర్శలలో యదార్థం పాలుఎంత ఉన్నదో విచారించి వానిమూలకారణాలను నిర్మూలించాలని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఇక్కడ అభిప్రాయపడినారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలి యేర్పాటు చేసిన కార్యక్రమములో ప్రసంగిస్తూ ఈ విమర్శలను నిర్మాణాత్మకంగా ఎదుర్కొని ప్రజల మనస్సులోగల అనుమానాలను దూరం చేయాలన్నారు. పరిశ్రమలు పారిశ్రామికవేత్తలగూర్చి ప్రస్తావిస్తూ భారత ఉత్పత్తి సంవత్సరంగా పాటిస్తున్న ఈ యేడు మనం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య విదేశీమారకద్రవ్య ఇబ్బందుల వల్ల మన పరిశ్రమలకు వలసిన ముడి సరుకులు తగినంతగా లభించక కొరత ఏర్పడుటమని విదేశాలనుండి తెప్పించుకొనే ముడిసరుకులకు ప్రత్యామ్నాయాలను మనం రూపొందించుకొని ఈ ఉత్పత్తి సంవత్సరాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

మనదేశం దిగుమతులకు ప్రత్యామ్నాయంగా స్వదేశములోనే అట్టి పదార్థాలతయారీకి సైంటిస్టులు పారిశ్రామిక నిపుణుల పరిశోధనలు వారు చేసేకృషి ఎక్కువగా కొడ్డుడగలదన్నారు. శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనామండలి ఈ సమస్యల పరిష్కారానికి వివిధకమిటీల వేసిందని తమశాఖ ఇట్టి పరిశోధనా వ్యాసంగానికి తగు ప్రోత్సాహాన్ని ఇవ్వదలచిందన్నారు శ్రీ సంజీవయ్య. ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అభివృద్ధిపరచడానికై ఏయే పరిశ్రమలకు ఏ స్థలాలు అనువయినవో ముందుగానే ఎంపికచేసి కేంద్రప్రభుత్వము కొత్త పరిశ్రమల ఏర్పరచదలచినపుడల్లా ఆ స్థలాలకు కల్పించే సౌకర్యాలను చూపాలని కేంద్రపరిశ్రమల మంత్రి సలహా ఇచ్చారు. ఈ రాష్ట్రములో ప్రభుత్వవిభాగంలో పెక్కు పరిశ్రమలు ఏర్పరచబడే అవకాశాలున్నాయన్నారు.

కేంద్ర సరఫరా సాంకేతిక అభివృద్ధి శాఖలమంత్రి శ్రీ కె. రఘురామయ్య ప్రభుత్వ ప్రయివేటు రంగాలఅభివృద్ధికి విస్తృతవకాశాలున్నాయని వీరిమధ్య వైరుధ్యం లేదన్నారు. పారిశ్రామికాభివృద్ధిసాధనకు అంకితభావంతో పని చేయాలన్నారు. ఫెడరేషన్ అధ్యక్షులు రాజ్‌గోపాల్ తొలుత ఈ మంత్రులకు స్వాగతము చెప్పుతూ రాష్ట్రంలోని పరిశ్రమల స్థితిగతుల సమీక్షించారు.

పంజాబులో అరెస్టులు

చండీగర్, మార్చి 19

పంజాబు, రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో నిన్న నేడు నాలుగు వందల డెబ్బదిమంది అరెస్టుచేయ బడినారు. సుబాఆందోళన ప్రారంభమైనదిమొదలు అరెస్టు చేయబడినవారి సంఖ్య వీరితో కలుపుకొని రెండువేల ఇరువది. ....

పంజాబీ సూబాకు వ్యతిరేకంగా మరో స్వామి నిరశన దీక్ష

అంబాలా, మార్చి 19

అఖిల భారత ఆర్య సన్యాసిమండలి కార్యదర్శి దయానంద్ ఉపదేశక్ విద్యాలయ మాజీ ప్రిన్సిపాల్ స్వామి విద్యానంద సరస్వతి పంజాబీసూబా నిర్మాణానికి వ్యతిరేకముగా నేటిఉదయం ఇక్కడి ఆర్య సమాజ మందిరంలో నిరశన దీక్షను ప్రారంభించారు. వీరు హింసా చర్యలకుదిగరాదని పానిపత్‌లో ఇటీవల జరిగినట్టి సజీవదహన కాండకు పూనుకోరాదని కూడా యువకులను ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. .....

విజయవాడలో వారాంత సాహిత్య గోష్ఠి

విజయవాడ, మార్చి 19

12-3 66 వ తేదీ సాయంత్రం 6 గం. లకు విశాలాంధ్ర ప్రచురణాలయం మేడమీద 5 వ వారాంత సాహిత్య గోష్ఠి జరిగింది. స్థానిక పాలిటెక్నిక్ ఆంగ్ల భాషాధ్యాపకులు శ్రీ భారా రాధాకృష్ణమూర్తి ఎమ్. ఏ. గారు తాము రచించిన "శ్రీ"అనే బౌద్ధ ఇతివృత్తిక, నాటికను చదివి వినిపించి. ఆ నాటికా యితివృత్తపు పూర్వాపరాలను వివరించారు.

గోష్ఠికి హాజరైన పలువురు సాహితీపరులు, సాహితీ ప్రియులు యితివృత్తానికి చెందిన శాంతికవాదానలను గురించి, యితివృత్తం బౌద్ధ మతంలోనియే చారిత్రక దశకు చెందిందన్న విషయాన్ని గురించి ఆసక్తి జనకమైన చర్చను జరిపారు.

పంచాయతీరాజ్ వ్యవస్థపై శాసనసభ్యుల తీవ్ర విమర్శ

రామరాజ్యానికి మార్గం సుగమం చేయుటకు బదులు రావణరాజ్యానికి దారితీసిందని కాంగ్రెస్ సభ్యులు శ్రీ రంగదాస్ ఫిర్యాదు

హైదరాబాదు, మార్చి 19

పంచాయతీరాజ్ బడ్జెటు డిమాండుపై చర్చ జరిగినపుడు ప్రతిపక్షాలవారు పంచాయతీరాజ్ వ్యవస్థనే తీవ్రముగా విమర్శించారు.

పంచాయతీరాజ్ వ్యవస్థా నిర్మాణంలోనూ, దాన్ని అమలు జరపటంలోని కొన్ని ప్రధాన లోపాలున్నాయని చర్చను ప్రారంభించిన కమ్యూనిస్టు (మితవాదవర్గ) సభ్యులు శ్రీ గోవిందరావు అన్నారు.

పంచాయతీరాజ్ ఉద్యమం ఆశించిన సాఫల్యత పునరుజ్జీవనాన్ని, ప్రజలలో ఉత్సాహాన్ని కలిగించలేదని కాంగ్రెసు సభ్యులు శ్రీ భాట్టము శ్రీరామమూర్తి అన్నారు.

మరొక కాంగ్రెసు సభ్యులు శ్రీ కె. రంగదాస్ ప్రసంగిస్తూ గ్రామరాజ్యస్థాపనద్వారా పంచాయతీరాజ్ రామరాజ్య అవతరణకు దారితీస్తుందని ఆశించగా, అది రావణరాజ్యాన్ని తెచ్చిందని విమర్శించారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ గొప్ప మార్పులను తెచ్చినదని శ్రీయుతులు లక్ష్మణదాసు, పి. జి. పయ్యలు అన్నారు.

పంచాయతీరాజ్ వల్ల కలవారికే మేలు చేకూరినట్లు శ్రీ గోవిందరావు వివరించారు. పేదలకు బంజర్లు పంచటంవల్లనూ, ఇండ్లస్థలాలను ఇవ్వటముద్వారానూ ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించాలని, ఇది జరుగనినాడు పంచాయతీరాజ్ కార్యక్రమాలు విజయవంతం గావనీ అన్నారు.

పంచాయతీసమితుల పనిని సమీక్షించుటకు ప్రతి రివిన్యూ డివిజనుకూ ఒక డిప్యూటీకలెక్టరును నియమించాలని, విశేష లెవెలు వర్కర్లను, ముఖ్యనేవికలనూ, సాంఘిక విద్యా అర్హులైనవారినూ తొలగించాలని, ప్రతి పెట్టు పెంటరులోనూ ఒక లేడీ డాక్టరును నియమించాలనీ శ్రీ గోవిందరావు సూచించారు.

గ్రామవలంటీరు దళసభ్యుల సంఖ్య కాగితం మీదేవుందిగాని, యదార్థంగా వీరులేరనీ, శ్రమదానము వంటి కార్యక్రమాలు ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించలేదనీ, వీటిని ప్రభుత్వం దర్యాప్తు చేయించాలనీ కాంగ్రెసుసభ్యులు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి సూచించారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ రంగదాసు ప్రసంగిస్తూ కొందరు బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసర్లు రాజకీయ కేంద్రాలయినవారని అన్నారు. విశేష లెవెల్ వర్కర్లు ఏమీ పని చేయటం లేదన్నారు.

పంచాయతీరాజ్ రాజ్యతంత్రల విశేషీకరణకు మార్గం వేయాలని కాంగ్రెసుసభ్యులు శ్రీ రాంగోపాల్ రెడ్డి సూచించారు. ప్రస్తుతపు అధికార విశేషీకరణ రాజ్యతంత్ర నేరుగా జేసేకంటే, అధికార వ్యామోహానికి దారి తీసిందన్నారు.

భారత దేశానికి ఆస్ట్రేలియా గోధుమ

న్యూఢిల్లీ, మార్చి 19

ఈనెలలో భారత దేశానికి 70 వేల టన్నుల గోధుమను ఆస్ట్రేలియాపంపుతున్నది. మరో 90 వేల టన్నుల గోధుమను వచ్చేనెల భారత దేశానికి ఆస్ట్రేలియా పంపుతుంది. భారత ఆహార క్లిష్టత నివారణకయి ఆస్ట్రేలియా రు.4.25 కోట్ల విలువమేరకు ఆహారధాన్యాల ఇవ్వబూనుకున్నది.

ఏప్రిల్‌లో పల్ప్ అండ్ పేపర్ కార్పొరేషన్ స్థాపన

పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య వెల్లడి

హైదరాబాదు, మార్చి 19

రూ. 45 కోట్ల పెట్టుబడితో ఏప్రిల్ నెలలో ఒక కర్రగుజ్జు కాగితం కార్పొరేషన్‌ను (పల్ప్ అండ్ పేపర్ కార్పొరేషన్) భారత ప్రభుత్వం నెలకొల్పనున్నదని నేడిక్కడ కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య పత్రికావిలేఖరులతో చెల్లడించారు.

దేశంలో గుజ్జు-కాగితం కర్మాగారాలను స్థాపించడానికి ఈకార్పొరేషన్ తోడ్పడగలదని ఆయన అన్నారు

ఢిల్లీనుండి నేటి ఉదయమే శ్రీ సంజీవయ్య ఇక్కడికి వచ్చారు నాల్గో ప్రణాళిక ముగిసేనాటికి దేశానికి మూడులక్షల టన్నుల న్యూస్ ప్రింట్ కాగితం అవసరం కాగలదు. ఈఅవసరాన్ని ఎదుర్కొడానికి ప్రభుత్వం అదనముగా కాగితపు కర్మాగారాలను స్థాపించ దలచుకున్నది. ప్రస్తుతము భారతదేశం ఏటా విదేశాలకు రూ. 8కోట్ల విలువగల కాగితాన్ని ఎగుమతి చేస్తున్నదని ఆయన చెప్పారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో కాగితం మిల్లులను నెలకొల్పే అవకాశాలను పరిశీలించడానికి మెట్రికన్ నిపుణుల బృందం ఇటీవల దేశంలో పర్యటించి సర్వేజరిపింది. వివిధ కాగితపు మిల్లులయజమానులు కార్పొరేషన్‌వల్ల సహాయం పొందగలరని శ్రీ సంజీవయ్య హామీ ఇచ్చారు.

పరిశ్రమలమంత్రి ఒక ప్రశ్నకుసమాధానమిస్తూ దేశంలో సిమెంటుపంపకం పై ఇంతవరకు వాతావరణంగా ఫిర్యాదులు రాలేదని చెప్పారు.

సిమెంటు ఉత్పత్తి ప్రస్తుతం అధికమవుతున్నదని, వచ్చే సెప్టెంబర్ నాటికి 120 లక్షలటన్నుల సిమెంటు ఉత్పత్తి కాగలదని ఆయనఅన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని యెర్రగుంట్లలోసిమెంటు కార్పొరేషన్ 2 లక్షల టన్నుల ఉత్పత్తి జరిపేఒక సిమెంటు కర్మాగారాన్ని నెలకొల్పనున్నదని, ఇలాంటివే ఇతర ప్రాంతాలలో కూడా స్థాపించబడగలవని మంత్రి చెల్లడించారు.

ముడిసరకుల కొరతవల్లనే కాకుండా విద్యుచ్ఛక్తి కొరత తదితర కారణాల వల్ల కూడా దేశంలో కొన్ని కర్మాగారాలు మూత పడినాయని మంత్రి స్పష్టీకరించారు.

సాంకేతిక అభివృద్ధి సరఫరామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య కూడా శ్రీ సంజీవయ్యతోపాటు నగరానికి వచ్చారు. ....

మార్చి 27న ఉపరాష్ట్రపతి రాక

హైదరాబాదు, మార్చి 19

భారత ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ న్యూఢిల్లీ నుండి మార్చి 27వతేదీ ఉదయం 6-50 నిముషాలకు హైదరాబాదుకు రైలులో రాగలరు. అదేరోజు సాయంత్రం 7-10 నిముషాలకు ఢిల్లీకి రైలులో వెళ్ళిపోతారు. ....

ఇండియాకు నార్వే సహాయం

న్యూయార్కు, మార్చి 19

ప్రస్తుత ఆహార కొరత నివారణలో తోడ్పడుటకు నార్వే భారత దేశానికి 950 వేల డాలర్లను ఇచ్చింది.

ఉగాది పర్వదినాన.....

హోటల్ ద్వారక

ప్రారంభోత్సవం

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు

మార్చి 23 వ తేదీ సాయంత్రం 5-15 నిలకు

ప్రారంభోత్సవం చేస్తారు

అత్యంత ఆధునికమైన, సర్వాంగ శోభితమైన హోటల్. లిఫ్ట్ సౌకర్యం కలిగిన ఐదంతస్తుల భవనం జంటనగరాల నడిబొడ్డుని, రాజభవన్ రోడ్డుపై (లక్డికాపుల్) ఉన్నది. అన్ని విధాల సౌకర్యంగా ఉండే సువిశాలమైన హోటల్.

సిండికేటు బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. ఎ. పాయ్ ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహిస్తారు

సినీయో మైసూర్ కేఫ్ పురోభివృద్ధిలో మరొక మైలురాయి

CONFIDENCE

నగరములో నేడు

గాంధీ భవన్‌లో నేటి పాలకుల సమస్యలను పరిష్కరించే సమిత్రం ఎ. వి. వి. అధ్యక్షులు శ్రీ. వి. నిరంజన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగుతుంది. మ. 3 గంటలకు శ్రీ. కె. బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తారు. సర్వపాయనీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి ఉపన్యసిస్తారు.

రవీంద్రభారతి

ఉగాది కార్యక్రమం

ముక్తరాజు సుబ్బారావుగారి

శ్రీకృష్ణ తులాభారం

నటీనటులు: కమలాచంద్రశేఖరులు, వేమూరి రామయ్య, వంగర హరికథలు.

23-4-66

రాత్రి 9-30 కు

ప్రవేశం. సభ్యులకు ఉచితం.

రు. 3/- వరియు 2/-

(తుది రెండు తరగతులు మాత్రమే)

రవీంద్రభారతి మేనేజింగ్ కమిటీ

29వ సంయుక్త వారం



ఒడలు పులకించే సన్నివేశాలుగలచిత్రం

ఎస్. ఎస్. సిప్పీ వారి:

గుమ్నామ్

(ఈస్టుమన్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

దర్శకత్వం: రాజానవాతే సంగీతం: శంకర్ జైకిషన్

నౌరంగ్ - హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

చంద్రకాంత్ - నాజ్

లాయ్‌చూర్ - వర్షిణి

రీగల్ - లాతూర్

విజయ రిలీజ్

6వ సంయుక్త వారం

బాలగోపాలురలా ఆడుకున్న గౌరమ్మ

జాబూమూవీస్

నాగమణులు

కమల్ - హైదరాబాద్

రాజేశ్వరి - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

శాంతి విశ్వాసము పరి॥

ఫాల్గుణ కృష్ణ చతుర్థశి పూర్తి

శకవిషం రా 10 43

తెల 5-56 నుంచి మరునాటి రాత్రి

(శాలివాహనశకము: 29-12-1887)

20-3-1966 ఆదివారము

శాంతి విశ్వాసము పరి॥

ఫాల్గుణ కృష్ణ చతుర్థశి

ఉ 8-9 హర్షణాదిగా రా 1-31

ఉతెల 7-43 వరకు

మేషాయనారంభము మహావిషువ దినము

సంవత్సరాంతదినం

(శాలివాహనశకము: 31-12-1887)

21-3-1966 సోమవారము

లోకాంధ్రపత్రిక

ఫోన్ నెం. 35280

20 మార్చి 1966 ఆదివారం

పంజాబీ సుబా

—(o)—

పంజాబీ సుబా సమస్యను అన్ని కోణాల నుండి పరిశీలించి అవసరమైన సూచనలను చేయడానికి యేర్పాటు చేయబడిన పార్లమెంటరీ ఉపసంఘము తన నివేదికను పార్లమెంటుకు సమర్పించినది. లోకసభ స్పీకరు సర్దార్ హుకమ్ సింగ్ అధ్యక్షులుగా పనిచేసిన యీ ఉపసంఘములో పార్లమెంటు సభ్యులు గూడ పాల్గొని విధ్వంసము కలిగి ఉన్నారు. అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గపు తీర్మానానికి అనుగుణముగా పార్లమెంటరీ ఉపసంఘము గూడ పంజాబీ సుబాని నిర్మాణాన్ని సమర్థించినది. పార్లమెంటరీ ఉపసంఘములోని ఒక్క జనసంఘ సభ్యుడు మాత్రము మెజారిటీ సభ్యుల యేకగ్రీవ అభిప్రాయమును పరిగణించక భిన్నాభిప్రాయమును ప్రకటించినాడు. జనసంఘ సభ్యుని మినహాయించి పార్లమెంటరీ ఉపసంఘము యేకగ్రీవముగానే పంజాబీ సుబా నిర్మాణమును సూచించినదని చెప్పక తప్పదు. తమ ముందుకు తీసుకొని రాబడిన అన్ని అభిప్రాయాలను, వివిధ అంశాలను జాగ్రత్తగా పరిశీలించిన పిమ్మటనే తాము యీ నిర్ణయానికి వచ్చినట్లు కమిటీ సభ్యులు తమ నివేదికలో వివరించివారు.

అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గము తీర్మానముకంటె పార్లమెంటరీ ఉపసంఘము నివేదిక ఒక అడుగుముందుకు వెళ్ళినది. పంజాబీ ప్రాంతీయ సంఘము అర్డర్‌లోని మొదటి షెడ్యూలులో పేర్కొనబడిన ప్రాంతాలతో పంజాబీ సుబాను నిర్మించవలెనని పార్లమెంటరీ ఉపసంఘము స్పష్టముగా సూచించినది. ఇది మిక్కిలి సహేతుకమైన సూచన; బహుశ యీ సూచన పట్ల యెవరికిని వ్యతిరేకత ఉండక పోవచ్చును. తరువాత స్వల్పమైన సర్దుబాట్లు చేసుకొన్నప్పటికిని పార్లమెంటరీ ఉపసంఘము సూచన ప్రకారము యీ ప్రాంతాలతో పంజాబీ రాష్ట్రభాషగా పంజాబీ సుబాను నిర్మించవచ్చును. మిగతా ప్రాంతాల భవిష్యత్తును గూర్చి గూడ పార్లమెంటరీ ఉపసంఘము నిర్దిష్టమైన సూచనలు జారీచేసినది. యిందుకు పార్లమెంటరీ ఉపసంఘమును అభినందించవచ్చును. హిందీ భాషా ప్రాంతాలతో హరియానా రాష్ట్రాన్ని యేర్పాటుచేసి కొండ ప్రాంతాలను పొరుగున ఉన్న హిమాచల ప్రదేశ్‌లో కలుపవలెనని పార్లమెంటరీ ఉపసంఘము చేసిన రెండవ సూచన గూడ సమంజసమైనదే.

అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గము, వివిధ రాజకీయ పక్షాలు ప్రాంతీయ ఉద్యమము నహించుచున్న పార్లమెంటరీ ఉపసంఘము చాలాపు యేకగ్రీవముగా పంజాబీ సుబా నిర్మాణానికి అంగీకరించిన తరువాత యీకను పంజాబ్‌లో కొందరు శాంతిభంగములకు భంగము కలిగించడానికి ప్రయత్నించడము తీవ్రమైన విషయము. ఒక్క జనసంఘము తప్పితే యీరోజు యెవరుగూడ పంజాబ్ విభజనను వ్యతిరేకించడము లేదు. పంజాబ్ భౌగోళిక స్వరూపము. పరిపాలనా విభాగము యెట్లున్నప్పటికిని పంజాబ్ ప్రజలు పుట్టుకతోనే దేశభక్తి, శౌర్యసాహసాలు మూర్తీభవించినవారు; పంజాబ్ చరిత్రను పరిశీలించినచో యీ విషయము స్పష్టము కాగలదు. భాషా ప్రాతిపదిక మీద పంజాబీ సుబాను నిర్మించినచో పంజాబీలలో దేశభక్తి, జాతీయ దృక్పథము తగ్గిపోగలవని భావించడము న్యాయము కాదు. పార్లమెంటరీ ఉపసంఘము అభిప్రాయపడినట్లు పంజాబ్ ప్రయోజనాల దృష్ట్యా, దేశప్రయోజనాల దృష్ట్యా ప్రస్తుత పంజాబును పునర్వ్యవస్థీకరించడము అత్యంతావశ్యకమని చెప్పవలెను.

తను తీసిన గోతిలో తనకే సమాధి

న్యూఢిల్లీ, మార్చి 19

ఘనాలో ఎక్రుకూరు, ఇండోనేషియాలో సుకర్నో కుట్రతో గతివయి రాజధానిలో విరాజిల్లే సువర్ణాలు, దౌత్య వర్గాలు విస్మయ పరిణామాల్ని గూర్చి ఊహించుకున్నాయి.

ఆసియా ప్రపంచదేశాలలో శాంతికి భంగకలిగించే విధానాలను పృష్ఠించిన చైనా, తను పాటిన విషవృక్షపు శాఖలను తానే తిరగమింగక తప్పదిక్కాదని ఆయా వర్గాలు భావించుకున్నాయి.

చైనా పెద్దఎత్తున ప్రవేశించిన ప్రతి దేశంలోనూ కమ్యూనిస్టు పార్టీలను గూపాలు లేకుండా అణగదొక్కబడుతున్నదని, ఆ యా దేశాలకు చైనా నేర్పిన పాఠాలు తిరిగి చైనాపైనే ప్రయోగించబడుతున్నాయి, హామీపత్ర మేదావులు వెల్లడిస్తున్నారు.

పాక్ వాయు ప్రతిదాడులు పశ్చిమ వాయు తరంగాల్ని పారద్రోలుతున్నాయనే మాటలో సిద్ధాంతీకరణ తలకి రైఎదురుతిరిగిందని; దేశీయ నిధి నగ్న స్వరూపమైన చైనా గాలులు వెనుతిరిగి పెకింగ్‌కే చేరుతున్నాయని ఊహించిన పెకింగ్ ఎత్తుగడలను ప్రతిపక్షాలతో పరిశీలిస్తున్న దౌత్య వర్గాలు భావిస్తున్నాయి.

పెకింగ్ సిద్ధాంతాలు, విధానాలతో అంతర్గతమైనవని చైనా సామ్రాజ్యవాద నగ్న స్వరూపాన్ని ఆసియా దేశాలు పూర్తిగా తెలుసుకున్నాయి; ఆయా దేశాలలోనున్న చైనా జాతీయ శక్తులు చైనాకు థిట్ అండ్ టాట్ చెప్పదలచుకున్నాయి; అదే సమయంలో చైనా ప్రతిని కాలుగా సంచరిస్తున్న స్థానిక మూర్ఖ శిఖామణులకు గుణపాఠం నేర్పుతాయి.

(యు. పి. యస్)

నగల అమ్మకం ద్వారా భారతీయ యువకులకు సహాయం

లండన్, మార్చి 19

ఈవేసవిలో లండన్‌లో జరిగే నగల వేలముద్వారా భారత దేశములోని యువకులకు సహాయము అందజేస్తారు బ్రిటన్ అంతటా దాతలు బంగారు నగలూ వెండి పాత్రలు, చేతి గడియారాలూ, గడియారాల వంటి వాటిని ఇంగుకు విరాళముగా ఇస్తున్నారు ఈవేలంద్వారా వచ్చే మొత్తములో కొంత "ఆక్స్‌ఫామ్"కు ఇస్తారు ఇండియావంటి దేశాలలో యువకుల సహాయ కార్యక్రమాలను "ఆక్స్‌ఫామ్" అమలు జరిపిస్తున్న సంగతి తెలిసినదే

మిగతా మొత్తాన్ని బ్రిటన్‌లో యువకుల క్లబ్‌లకు వెచ్చిస్తారు. వెయిట్ కేమ్స్ క్రిస్టీ వేలము గదులలో జూలై 14వ ఈవేలము అమ్మకాన్ని శ్రీ అంగస్ ఓగిల్వీ ప్రారంభిస్తారు.

ఇటీకాల దేశముఖు శ్రీ సి. హెచ్. వెంకటనర్సింహ్మారావు కుమారుని వివాహమహోత్సవ సందర్భములో తీసిన ఫోటో; ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి; వరుడు: శ్రీ సి. హెచ్. వెంకట సత్యనారాయణరావు (ఇటీకాల దేశముఖు) వధువు: శ్రీమతి కస్తూరి గారు మండలి చైర్మన్; శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ యమ్. ఆర్. అప్పారు.

హౌసింగ్ బోర్డు ఇండ్ల కేటాయింపు

నిబంధనల ప్రకారం జరుగుతున్నట్లు

శాసనసభలో మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య వివరణ

హైదరాబాద్, మార్చి 19

హౌసింగ్ బోర్డు సభ్యత్వానికి శ్రీయుతులు కె. వి. నారాయణరెడ్డి, వెంగళరావులు రాజీనామా చేశారనీ, శ్రీ వెంగళరావు స్థానములో నియమించబడిన శ్రీ కె. సుదర్శనరావు కూడా రాజీనామా నిచ్చారనీ పంచాయతీరాజ్ మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య నిన్న శాసనసభలో చెప్పారు రాజీనామాకు శ్రీ నారాయణరెడ్డి కారణమేమి తెలుపలేదనీ, మిగిలిన వారిద్దరూ తమకు తీరిక లేదని నారాయణరెడ్డి మంత్రి చెప్పారు.

హౌసింగ్ బోర్డు నిబంధనల ప్రకారమే ఇండ్లు కేటాయించబడుతున్నట్లు కూడా మంత్రి చెప్పారు

కృష్ణా బరాజ్ స్కీము

కృష్ణా బరాజ్ స్కీము క్రింద కృష్ణా గుంటూరు జిల్లాలో 1,10,126 ఎకరాల భూమిని సాగులోకి తేవాలని సంకల్పించామనీ, 1965వ సంవత్సరం అక్టోబరు మాసమువరకూ 74,157 ఎకరాలు సాగులోకి వచ్చిందని సాగునీటి మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న శాసనసభలో చెప్పారు.

మరొక ప్రశ్నకు సమాధానము చెబుతూ, కొల్లేరు ప్రాంత రైతులు తక్కువ ఖర్చులో వంటనూనె వాడాలని కొనుటకు అనువుగా నీ లూరు లాలువను కొల్లేరు సరస్సుతో కలిపే స్కీమును అమలు పరచ దలచలేదని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

ప్రభుత్వోద్యోగులకు గృహవసతి

ప్రభుత్వోద్యోగులందరకూ ప్రభుత్వము గృహవసతి కల్పించలేదని పంచాయతీరాజ్ మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య నిన్న శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు

ఇరం మంజిల్, పంజగుట్ట, సైఫాబాదు ప్రాంతాలలోనూ, మలక్‌పేట ప్రాంతాలలో 1,769 ఇండ్లు నిర్మించామనీ, ఇవి కిరాయి పథకము మీద ఉద్యోగులకు ఇచ్చామని వీరన్నారు. హౌసింగు బోర్డు నిర్మించిన 224 ఇండ్లను ప్రభుత్వము తీసికొని ఉద్యోగులకు ఇచ్చిందన్నారు

జీవితభీమా కార్పొరేషన్ వద్ద గృహనిర్మాణానికి తీసికొనే అప్పులను, ఎమర్జెన్సీనల్ల కేంద్రము అపు చేయుచిందో, సామాన్య లఘు చట్టాన్ని బట్టి ముందు రోజులలో ప్రభుత్వోద్యోగులకు ఇండ్లు కట్టించటము జరిగే అవకాశమున్నదని శ్రీ లక్ష్మీనరసయ్య అన్నారు

ఆర్. టి. సి. బస్సులు

రిపేర్లు చేయవలసి రావటముచేత ఆర్. టి. సి. బస్సులు ఎక్కువ కాలం వర్క్ షాపులో ఉంచవలసి వస్తున్నదని కార్మిక మంత్రి శ్రీ గురుమూర్తి నిన్న శాసనసభలో చెప్పారు. అదనపు బస్సులను డిపోలలో ఉంచుతున్నామనీ అందుచేత బస్సులు లేక కొన్ని రూట్ల మీద బస్సులకు ట్రిప్పులు చేయవలసిన అవసరములేదనీ మంత్రి చెప్పారు. బస్సులు దారిలో చెడటముచేత కొన్ని ట్రిప్పులు క్యాన్సిలుచేస్తున్నామన్నారు. స్పేర్ పార్టులు తయారుచేసే ప్రయత్నములో ఆర్. టి. సి. ఉన్నట్లు కూడా శ్రీ గురుమూర్తి సభవారికి చెప్పారు

జాపూర్ సబ్ డివిజన్

1963-64 వ సంవత్సరము జాపూర్ సబ్‌డివిజన్ కు జరిగిన గనిపయి నష్టపరిహారము 1966వ సంవత్సరం జూన్ 30వ తేదీలో అంతమైనదనీ, గడువును 1968, జూన్ 30 వరకూ పొడిగించుమని అనంతపురం జిల్లా పరిషత్ పెట్టుకొన్న తీర్మానాన్ని ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నిన్న శాసనసభలో చెప్పారు.

ఘన్పూరు సమితి ప్రాంతాలలో, ఎవరినీ పాగు భూములనుండి రెవిన్యూ అధికారులు తరిమి వేయలేదని రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నిన్న శాసనసభ వెల్లడించారు. ట్టము ప్రకారము భూమిని ఆక్రమించిన వారికి నోటీసులు ఇచ్చినమాట మాత్రము వాస్తవమేనన్నారు.

మెదక్ జిల్లాలోని ఒక అటవీ ప్రాంతములో సగముపరకూ చెట్లుకొట్టిన మాట వాస్తవమేనని, ఆకొట్టిన కలపను తీసికొని పోనీయకుండా ప్రభుత్వము చర్య తీసికొన్నదని రెవిన్యూ మంత్రి మరొక ప్రశ్నకు సమాధానము చెబుతూ వివరించారు.

—

శ్రీ యజ్ఞదత్తశర్మ నిరశన దీక్ష

ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 19

పంజాబీరుబా ఏర్పాటుకు విరుద్ధముగా 16 రోజులనుండి ఉపవాసదీక్ష వహించిన పంజాబు సమరయోధుడు ప్రధాన కార్యదర్శి శ్రీ యజ్ఞదత్తశర్మ పరిస్థితి నిన్నటిరాత్రి కొంచెం ఆందోళనకరముగా పరిణమించింది.

ఆయన స్థితి తీవ్రంగా వున్నా వెంటనే ప్రాణాపాయం లేదని డాక్టర్లు ప్రకటించారు.

శ్రీ వాజపేయి విచారింపు

ఆమరణ నిరశనదీక్ష వహించిన శ్రీ యజ్ఞదత్తశర్మ ఒకవేళ మరణిస్తే పంజాబు మొత్తంలో పెద్దఎత్తున అల్లరులు రేకెత్తగలవని నిన్న రాజ్యసభలో జనసంఘ నాయకులు శ్రీ అటల్ బిహారీ వాజపేయి ప్రకటించారు.

స్వాతంత్ర్య పోరాట చరిత్ర రచన

ప్రథమ, తృతీయ సంపుటాలు ప్రచురించబడినట్లు మంత్రి అప్పారావు వెల్లడి

హైదరాబాదు, మార్చి 19

స్వాతంత్ర్య పోరాట చరిత్రరచనకు తొలుత ఒక కమిటీ నియమించబడినదనీ, తిరిగి దీనిని 1964 లో పునర్నిర్మించామనీ సాంస్కృతిక శాఖా మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు నేడు శాసనసభలో ఒక ప్రశ్నకుసమాధానం చెబుతూ వెల్లడించారు.

ప్రథమ సంపుటం 1810 - 1935 సంవత్సరాల మధ్య సంఘటనలనూ, తృతీయ సంపుటం 1921 - 1931 సంవత్సరాల మధ్యకాలములో జరిగిన సంఘటనలనూ వివరిస్తుందన్నారు. రెండవ సంపుటం 1906 - 1920 సంవత్సరాల మధ్యకాలములో జరిగిన పోరాట వివరాలను ఇస్తుందని, యిది ప్రస్తుతం ముద్రణలో ఉన్నదనీ మంత్రి చెప్పారు. నాల్గవ సంపుటం 1932-1947 సంవత్సరాలమధ్య జరిగిన సంఘటనలకు సంబంధించినదని, వీటికి సంబంధించిన సమాచారం సేకరించబడుతున్నదని శ్రీ అప్పారావు చెప్పారు.

ప్రథమ తృతీయ సంపుటాలు ప్రచురించబడి ప్రజలకముల్లో వున్నాయనీ తొలిన పుటాలకి రు॥ 5 881, తృతీయ సంపుటానికి రు॥ 7 624 ఖర్చయిందనీ మంత్రి చెప్పారు.

—

శ్రీ వి. శాస్త్రి జడిత్రులు ప్రజాతత్వ దృష్టిశాస్త్రిస్తూ ప్రవేశపెట్టిన తీర్మానంపై అయిదు గంటలసేపు పంజాబులో అల్లరులు చేయుటకు పోడానికి కారణం ప్రభుత్వ విధానం, పోలీసులు తప్ప మరొకటి కాదని విమర్శించారు.

ప్రధాని విజ్ఞప్తి

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నిరశనదీక్ష వహించిన శ్రీ యజ్ఞదత్తశర్మకు టెలిగ్రామ్‌ద్వారా ఒకవిజ్ఞప్తి పంపుతూ పంజాబ్‌లోని ఉద్రిక్తతను తగ్గించి మళ్ళీ ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు తమ దీక్షను విరమించవలసిందని కోరారు.

బెంగుళూరులో మార్చి 19న అఖిలభారత కవిసమ్మేళనం

డా॥ నారాయణరెడ్డి, శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు పాల్గొననున్నట్లు ప్రకటన

హైదరాబాదు, మార్చి 19

బెంగుళూరులో మార్చి 19వ తేదీన జరుగనున్న దక్షిణ భారత కవిసమ్మేళనానికి డా॥ సి. నారాయణరెడ్డి, దేవులపల్లి శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులుగా హాజరౌతారు.

కేంద్ర రేడియో - సమాచార శాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ కవిసమ్మేళనాన్ని ప్రారంభిస్తారు. దీనిని కేంద్ర ప్రభుత్వ సమాచార శాఖవారు నిర్వహిస్తున్నారు. పద్మశ్రీ డా॥ కె. శివపుట్టప్ప అధ్యక్షత వహిస్తారు.

హైదరాబాదుకు చెందిన మతేహన్ అలీ, కె. గుంటూరుకు చెందిన హిందీకవి శ్రీ పుణ్యపాణి, శ్రీ వెన్నలంటి యస్. గోపాలకృష్ణ, శ్రీ వై. లోపల్లెల్ శ్రీధర్‌మాక్ (మళయాళం). తమిళకవులు శ్రీయుతులు కొత్త మంగళం సుబ్బు, యస్. యస్. చిదంబరం, కన్నడకవులు శ్రీ సిద్దయ్య పురాణిక్, డి. ఆర్. బేంద్రే సమ్మేళనంలో పాల్గొన్నారు.

గుర్రాలగొందిలో గ్రామనాయకుల శిక్షణ శిబిరం

మెదక్, మార్చి 19

మెదక్‌లోని దుబ్బాక పంచాయతీ సమితి ఆధ్వర్యాన మార్చి 15 నుండి 17 వరకు గుర్రాలగొంది గ్రామంలో గ్రామనాయకుల శిక్షణ శిబిరం నిర్వహించబడింది. సమితి అధ్యక్షులు శ్రీ యస్. రామచంద్రారెడ్డి ఈ శిబిరాలకి ప్రారంభోత్సవం చేశారు. బి. డి. వో శ్రీ సుందర్ ముజాహిద్ దీప్ ఖాన్ కూడా పాల్గొనారు

విలేజ్ లెవల్ వర్కర్లు శ్రీ పరమేశ్, శ్రీ ఖాజా నజీముద్దీన్ శిక్షణశిబిరంలో కంపోస్టు ఎరువు తయారీ, ఇసాన్ వరి సాగు విధానం గురించి శిక్షణనిచ్చారు.

సాంఘిక విద్యావ్యవస్థాపకులు శ్రీ కె. వెంకటరావాత్ వందన సమర్పణము చేశారు.

కైరో ఎడారిలో విమానం కూలి 30 మంది మృతి

కైరో మార్చి 19

ఈజిప్టు ఎయిర్‌లైన్సుకు చెందిన ఒక విమానం నేడు కైరోకు సమీపంలో ఎడారిలో కూలిపోయింది. విమానములోని ప్రయాణికులు ఎవరు జీవించి లేరని రక్షణ దళాలు వెల్లడించాయి. కూలిపోయిన విమానంవున్న చోటుకు చేరుకోడానికి రక్షణదళాలు ఎడారిలో తీవ్రంగా ఎదురుకొడుతున్న ఇసుక తుఫానుతో పోరాడవలసి వచ్చింది. విమానం అవశేషాలు ఎడారిలో బాలా దూరంవరకు చెల్లాచెదరుగా పడిపోయాయి.

విమాన అవశేషాల్లోనే కొన్ని శవాలు ఇంకా పడివున్నాయి.

అయిదుగురు సిబ్బందితో పాటు మొత్తం 30 మంది ప్రయాణికులు వున్నారని తొలుతచేరిన వార్త తెలుపుతున్నాయి.

ఈ విమానం బీరూట్ నుండి అలెగ్జాండ్రియా మీదుగా కైరోకు వస్తున్నట్లు తెలుస్తున్నది.

ఎయిర్ ఇండియా నాలుగేటర్ల సమ్మె

శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

బొంబాయి, మార్చి 19

ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన విమాన చోదకులు (నాలుగేటర్లు) నిన్నటి నుండి సమ్మె చేస్తున్నందువల్ల నిన్న ఇతర విమానాలలో ప్రయాణికులను తీసుకవెళ్లారు.

ఆదివారంవరకు తమ విమాన సర్వీసులు నడిపేయవలసి ఎయిర్ ఇండియా అధికారులకు ప్రకటించింది.

శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

ఎయిర్ ఇండియాకు చెందిన నాలుగేటర్ల సమ్మెపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోగలదని నిన్న లోకసభలో రవాణా మంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి హెచ్చరించారు.

శావయ్

అల్లాదరగమైన వర్కండిషన్డ్

రెస్టారెంట్ & బార్

* ఇరానీ డెలికసీస్
* మొగలాయ్ & పంజాబీ, డిషెస్

చల్లని బీర్ లభించును.

గన్‌ఫౌండ్రి, ఫోన్: 35628. హైదరాబాద్. SABA.

4వ సంయుక్త వారం

నవయుగ

అన్నపూర్ణావారి

అమ్మకోసం

దీపక్ - హైదరాబాద్ * **అజంతా** - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు 2-00, 5-45, 9-30

ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి.

దీపక్ : ఉ॥ 11-00 నుండి మ॥ 1-00 గం॥ వరకు.

అజంతా : ఆటల సమయములలో మాత్రమే.

మరియు శ్రీ నిహాన్ - వరంగల్

3 రోజులు మాత్రమే

రాజలక్ష్మి ప్రొడక్షన్స్

వీరాభిమన్యు

(తెలుగు)

సాగర్

హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు:

2-30, 6-00, 9-30

గోలకొండ పత్రిక వ్యాసానుబంధం

20—3—1966 ఆదివారము

ప్రగతిపథంలో వరంగల్లు జిల్లా

1952 లో వరంగల్లు జిల్లా ములుగు తాలూకా చలువాయి గ్రామము పోయినవాడు చచ్చిన వాడి క్రింద లెక్కేనన్న సామెత వుండేది. ఆ ప్రాంతమంతా అరణ్యాలలో వన్య మృగాలతో, మలేరియా వ్యాధులతో నిండియుండెడిది. అందువల్ల ఆ ప్రాంతానికి పోయినవారు సామాన్యముగా తిరిగివచ్చుట దుర్లభము అని అనేవారు.

కాని ఇటీవల గుంటూరు జిల్లా ప్రతికేయులు తమ పర్యటనలో ములుగు తాలూకా ప్రాంతంలో గ్రామాలను చూడటము కటస్థించింది. నేడు ఆ గ్రామాలలో చాలా అభివృద్ధి కనిపిస్తున్నది. అడవి ప్రాంతమంతా క్రమేణా సాగులోకి తీసుకొని రాబడుచున్నది. మిర్చి, జొన్న, పత్తి, కంది, మొదలగు మెట్ట పంటలు పండించబడుచుండెను. లక్కవరము, రామప్ప చెరువులక్రింద వరి వ్యవసాయము విస్తారముగా జరుగుచున్నది.

ములుగు పంచాయతి సమితి

ములుగు పంచాయతి సమితిలో 87,904 ఎకరములవరిపంట, 32,000 ఎకరాలలో మెట్ట పంట పండించబడుచుండెను. సమితిలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములు పనిచేస్తూ ప్రజల ఆరోగ్య సౌకర్యములకొరకు కృషి చేస్తున్నవి. సమితిప్రారంభించి (ది. 2-10-52) పప్పటినుండి 19 3వరకు సమితిలో వివిధ అభివృద్ధి కార్యక్రమముల క్రింద దాదాపుడు.26,07,000,-0లు వ్యయము చేయబడి సమితి సర్వతోముఖాభివృద్ధికి ఎంతేని కృషినలుపబడినది. ఇక్కడ వ్యవసాయమంతా 265 చిన్న నీటి వనరులు, 30 మధ్యతరగతి నీటి వనరులు, 3 పెద్దచెరువులైన రామప్ప, లక్కవరము, తనువూరుల ద్వారా జరుగుచున్నది.

సమితిలో జరుగుతున్న వ్యవసాయఅభివృద్ధికి కృష్ణా,గుంటూరు జిల్లాలనుండి 10 సంవత్సరాలక్రింద వచ్చినవారు ఎక్కువగా దోహదము చేశారనే చెప్పవచ్చు. ముఖ్యముగా పత్రికా విలేకరులు చూచిన గోవిందరావుపేట గ్రామస్థులంతా కృష్ణా, గుంటూరు జిల్లాలనుండి వచ్చినవారే, వారు ప్రవేశపెట్టిన క్రొత్త మెట్ట మాగాణి పంటలు సమితిఅంతా వ్యాపించినవి, ప్రజల ఆర్థికస్థితి నేడు చాలా మెరుగైనది.

పత్రికా ప్రతినిధుల బృందము జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పి. ధర్మారెడ్డి; సమితి అధ్యక్షులు శ్రీ కె. పిచ్చిరెడ్డి వెంటరాగా ములుగు, దుంపలగూడ, గోవిందరావుపేటలోని అభివృద్ధి కార్యక్రమాలు చూశారు. దుంపలగూడలో లంబాడీలకు కాలవీకట్టించి వారికి వ్యవసాయమునకు భూములుకూడా యివ్వబడెను. నేడు వారి సాంఘిక ఆర్థిక పరిస్థితులలో చాలా మార్పు కనిపించుచున్నది. ములుగులో 1966వ సంవత్సరములో 3.50 లక్షల పెట్టుబడితో ఆరంభించబడిన గ్రామీణ చేతి పరిశ్రమల కేంద్రము తక్కువగా పని చేయుచున్నది. కాని యిటీవల [illegible] మూసివేయబడినట్లు తెలుస్తున్నది. కాని పరిశ్రమలు కుటీర పరిశ్రమలకు గ్రామాలలో అభివృద్ధి అయుటకు యిటువంటి పరిశ్రమలను ఎక్కువగా గ్రామాలలో ప్రారంభించి ప్రోత్సహించుటపరిశ్రమాభివృద్ధికి ఎంతేని అవసరము.

1964 65లో తిలాలో ఉత్తమ పంచాయతీగా ఎన్నికైన కాళీదేవపేట గ్రామములు యీ సమితిలోనే వున్నది. ఆ గ్రామ సర్పంచ్ శ్రీ డి. రంగారావు పత్రికా ప్రతినిధులుకలుసుకున్నప్పుడు గ్రామంలో పత్తిపంట చాలా పోత్సాహకరముగా వున్నదని దాదాపు 450 ఎకరములో పత్తి పంట పండించబడుతున్నదన్నారు. బంగాళాదుంప ఎకరమునకు 100 మణుగులు పంట పండిందన్నారు. గ్రామములో చదువుకొన్నవారు కూడా వ్యవసాయములో పాల్గొనుట ప్రత్యేకించి పేర్కొనదగినది.

రామప్పలోని సమాచార శాఖవారు చేసి ఏర్పాటు చేసిన అతిథి గృహము, దేవాలయాన్ని కూడా పత్రికా బృందమువారు చూచారు. దేవాలయము శిథిలావస్థలో ఉన్నది. దీనిని పునరుద్ధరించుటకు ఎంతేని అవసరమని దేవాలయంలోని ప్రాచీన శిల్ప విశేషములు చూచిన వారు చెప్పక తప్పదు.

[శ్రీయన్. గోపాలకృష్ణమూర్తి గుంటూరు]

వరంగల్లు ఇంజనీరింగు కాలేజి

వరంగల్లు జిల్లాకు; పట్టణానికి పేరు ప్రతిష్ఠలు తెచ్చిపెట్టినది ముఖ్యముగా రీజనలు ఇంజనీరింగు కాలేజి అని చెప్పక తప్పదు. 959 లో ప్రారంభించబడిన యీ కళాశాలలో ఆసేతు హిమాచల పర్యంతము అటు కాశ్మీరు నుండి కేరళ వరకు విద్యార్థులు చదువుకొనుటకు నిలయమై దేశ సమైక్యతకు చాలా ఉపకరిస్తున్నది. 250 ఎకరాల ఆవరణలో 300 మంది విద్యార్థులతో 100 మంది ఉపాధ్యాయులతో తక్కువ హాస్టలు, లేబొరేటరీ కాలేజి భవన సౌకర్యాలతో కాలేజి దినదినాభివృద్ధి చెందుతున్నది. ప్రస్తుతము 4 పోస్టు గ్రాడ్యుయేట్లు 6 అండర్ గ్రాడ్యుయేట్ల కోర్సులతో కళాశాల పనిచేయుచున్నది.

కాలేజీలో పనిచేయుచున్న ప్రొఫెసర్లు పత్రికా ప్రతినిధులకు చాలా అప్యాయతతో కాలేజీలోని అన్ని విభాగములను వివరాలతో వారికి చెప్పినారు. హాస్టలు, పోస్టాఫీసు క్యాంటీను, సహకార స్టోర్సు చక్కగా పనిచేయుచున్నవి. కాలేజి లైబ్రరీ 190 పుస్తకములతో 900 మాస, పక్ష పత్రికలతో 12 0 రిసెర్చ్ పుస్తకములతో చక్కగా పనిచేయుచున్నది.

అజంజాహి మిల్లు

వరంగల్లులో పేర్కొనదగిన పెద్ద పరిశ్రమలలో 2,900 మంది కార్మికులతో 1న్నర కోట్ల విలువగల పెద్ద మెషినరీతో పని చేయుచున్న అజంజాహి మిల్లు ఒకటి. 1934 లో ప్రారంభించబడిన యీ మిల్లు ప్రస్తుతము 42,53 కదురుళ్ళతో 7.5 లూమ్సుతో పనిచేస్తున్న యీ మిల్లు 40 వేల గజాల దారాన్ని 90వేల గజాల గుడ్డను ఉత్పత్తి చేయుచున్నది. మిల్లు అత్యాధునిక యంత్ర సామగ్రితో చాలామన్నికగల గుడ్డను తయారుచేయుచున్నది. పత్రికా ప్రతినిధులు మిల్లులోని గుడ్డ ఎక్కడకు ఎగుమతిఅగుచున్నదన్నప్పుడు ఆస్ట్రేలియా హోటలు యాజమాన్యసంస్థల తరపున రు.10 లక్షలు కట్ పీసెస్‌కు ఆర్డరుయిచ్చారని చెప్పారు.

దేశములోని అత్యాధునిక బట్టల మిల్లులలో యీ మిల్లు ఒకటి అని దానిలో ఉత్పత్తి అయినబట్ట నాణ్యతనుబట్టి చెప్పక తప్పదు.

మిల్లు డైరక్టర్లలో ఒకరైన శ్రీ సి. వి. జగన్నాథ్ రావులాను ప్రతినిధులు కలుసుకొన్నప్పుడు మిల్లు తరపున పేపర్ ఆర్గనైజేషను, సబ్సిడీ, అడ్వర్టైజుమెంటు ఆర్గనైజేషన్సు లేవన్నారు. ఇది పెద్ద మిల్లు. ఇంత మన్నికగల బట్టను మన దేశంలోనే కాక విదేశద్రవ్యాన్ని జేకూర్చే బట్టను ఉత్పత్తి చేసే విషయము రాష్ట్రములో చాలకొద్దిమందికి మాత్రమే తెలుసు. యీనాడు చిన్నచిన్న మిల్లులే తాము ఉత్పత్తిచేసే బట్టకు విపరీతమైన పబ్లిసిటీ అడ్వర్టయిజుమెంటుద్వారా ఇస్తున్నారు.

కాబట్టి ప్రభుత్వమువారు రాష్ట్రములో అన్ని ప్రాంతాలలో అమ్మకపు సంస్థలను పెంపొందింపజేసి పెద్ద పబ్లిసిటీడిపార్టుమెంటును మిల్లులో ప్రత్యేకముగా ప్రారంభించినట్లయితే యీమిల్లు అత్యధిక లాభాలు పొంది రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి పెరుగుపడగలదు. రాష్ట్ర సమాచార శాఖలో 6 సంవత్సరాల అనుభవము గల ఆఫీసర్లు వున్నారు. వారిలో ఇద్దరు ముగ్గురిని మిల్లులో పబ్లిసిటీసెక్షన్‌లోనికి తీసుకొనవచ్చు.

మెడికల్ కాలేజి

వరంగల్లును పేరెన్నికలోనికి తెచ్చిన మరొక సంస్థ మెడికల్ కాలేజి 50 ఎకరాల ఆవరణలో మంచి భవనములతో చక్కని వసతి గృహములతో మంచి గార్డెను నాటకశాలతో యీకాలేజి దేశములోని అన్ని కాలేజీలకన్న మిన్న అనక తప్పదు. ప్రభుత్వమువారు పెద్దగా సహాయం చేయకపోయినా ప్రజలు విద్యార్థుల సహకారముతో దాదాపు రు. 75 లక్షలతో చక్కని కాలేజి భవనమును వసతి గృహములు అన్ని సౌకర్యములతో నిర్మించుకొన్నారు. ప్రత్యేకముగా నిచ్చట బి.యస్.సి., ప్రజారోగ్య శాఖ 3 సంవత్సరముల కోర్సు 2 సంవత్సరముల క్రిందట ప్రారంభించబడినది. ఇది పూర్తిచేసిన వారు రెండవ తరగతి ఆరోగ్యశాఖాధికారులుగా నియమించబడుదురు. ఇక్కడ ఫలితములు కూడా చాలా ఆశాజనకముగా వున్నవి. 1టవతరగతి, రెండవ తరగతిలో పెక్కుమంది కృతార్థులైనారు. కాలేజి కమిటీకి కలెక్టరు హాలీమ్ అధ్యక్షులు, శ్రీ టి.యస్.మూర్తి ఉపాధ్యక్షులు.

పత్రికా ప్రతినిధులకు కాలేజి ప్రిన్సిపాల్ కళాశాలలోని అన్ని విభాగాలు స్వయముగా చూపించినారు. పయివేటు కాలేజి కమకవారు చక్కని భవనములు నిర్మించుకోగలిగినారు. ప్రభుత్వ శాఖలలోపుండే రెడ్‌టేపు లేకుండుటచే వారు భవన నిర్మాణం కళాశాలకు కావలసిన అత్యాధునిక సామగ్రి త్వరలో తెప్పించుకోగలిగాము అని అన్నారు; కళాశాల ప్రిన్సిపాల్. ఇది వరంగల్లు కాలేజి ప్రత్యేకత. కేంద్ర ప్రభుత్వము వారు యీమధ్య వారిసహాయము ఆపివేసినట్లు తెలియుచున్నది. కాని యింతసమర్థవంతముగా నడిచే కళాశాలకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వములవారు తోడ్పడుట ఎంతేని అవసరము.

వరంగల్లు పురపాలక సంఘము

వరంగల్లు పట్టణము దాదాపు 1 లక్ష 70 వేల జనాభాతో తెలంగాణా పట్టణాలను హైదరాబాదు తర్వాత రెండవ పెద్ద పురపాలక సంఘమని చెప్పవచ్చు. దీనికి ప్రస్తుతము అరెళ్ళ. బుచ్చయ్యగారు అధ్యక్షులు, వీరు యువకులు. పట్టణాభివృద్ధి కొరకు అవిరళ కృషి చేయుచున్నారు. వరంగలు పురపాలకసంఘము వరంగలు, వామనకొండ, భీమదేవరపల్లి, గ్రామాలు కలిసి ఏర్పడినవి. దీని పొడవు 11 మైళ్ళు వెడల్పు ఎక్కువగా లేదు పట్టణమంతా మెయిన్ రోడ్డు వెంట అభివృద్ధి చెందుచున్నది. నళ్ళులు 34 మంది.

అరెళ్ళ బుచ్చయ్యగారిని కలుసుకొన్నప్పుడు ప్రస్తుతము దాదాపు 60 వేల మందికి మంచినీటి వసతి లేకుండవుండరన్నారు. ప్రభుత్వము గొత్తరిజర్వాయరును టిల్లరు రెడ్స్‌కు రు. 6 లక్షలు మంజూరు చేశారు. దానిలో దాదాపు 30లక్షలు ఖర్చు పెట్టబడినవి. పురపాలక సంఘము 12 ఫార్ములు పోషించుచున్నది.

పట్టణములో చూడదగిన స్థలములలో వెయ్యి స్తంభాల మండపము వరంగలు ఫోర్టు, కాకతీయులనాటి ప్రాచీన శిలానైపుణ్యమంతా యీనాటికి మూర్తీభవించియున్నది. వరంగలు ఫోర్టు దగ్గర యాత్రికుల సౌకర్యము కొంకు ఒక విశ్రాంతి భవనము, హోటలు ప్రభుత్వమువారు వెంటనే ప్రారంభించాలన్నారు బుచ్చయ్యగారు దినదినాభివృద్ధి చెందే యాత్రికులకు యీ కనీస వసతులు ఎంతేని అవసరము.

పరిషత్ అధ్యక్షులు

పత్రికా ప్రతినిధులు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పి. ధర్మారెడ్డి గారిని కలుసుకొన్నప్పుడు యెంతో అప్యాయతతో జిల్లా అభివృద్ధి కార్యక్రమములను గురించి మాట్లాడారు. జిల్లాలో రోడ్ల అభివృద్ధికి తెలంగాణా ప్రాంతీయ అభివృద్ధి సంఘము 15 లక్షలు యిచ్చినది. యింకా రు. 20 లక్షలు యిస్తానన్నది. రోడ్ల అభివృద్ధికి యింకా ఎక్కువ మొత్తాలు కావాలన్నారు, పరిషత్తు భవనములు దాదాపు రు. 4 లక్షలకు చక్కగా నిర్మించుకొన్నాడు. సిబ్బంది గృహవసతికి రు. 2 లక్షలు ప్రభుత్వము యిటీవల మంజూరు చేసినారు. 0 హరిజన హాస్టల్స్ పరిషత్ అధీనములో పని చేయుచున్నవి.

పరిషత్ సెకండరీ పాఠశాలలు జిల్లాలో 123 పని చేయుచున్నవి. వీనిలో 43 పాఠశాలలకు రు. 6,84 లక్షలు ఖర్చుతో భవన నిర్మాణములు జరుగుచున్నవి. 1964-5లో 106 చిన్న నీటి వనరులు పథకములు మంజూరు కాబడి వాటిని పూర్తి చేయుటకు రు.6లక్షలు ఖర్చు చేయబడినట్లు పరిషత్తు అధ్యక్షులు శ్రీ ధర్మారెడ్డిగారు తెలియజేశారు.

జిల్లాలో గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు చాలా తక్కువగా యున్నవి. వ్యవసాయాభివృద్ధి అంతా చెరువులమీద, బావుల మీద ఆధారపడవలసియుంది. కాన వ్యవసాయాభివృద్ధికి అధిక విద్యుచ్ఛక్తి సౌకర్యములు జిల్లాలో కలగచేయాలని రెడ్డిగారు అన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీ హాలీము

పత్రికా ప్రతినిధులతో కలెక్టరు శ్రీహాలీము దాదాపు 1 గంట సేపు గడపారు. ముఖ్యంగా జిల్లాలో పంటల పరిస్థితి బాగా లేదన్నారు. వర్షాభావము వల్ల పెద్ద చెరువుబ్బయెండిపోవుటవలన పంటలు దెబ్బతిన్నవని చెప్పారు. క్రిందటి సంవత్సరము మెట్ట పంటలు 18 వేల టన్నులు పండిగా 62వేల టన్నులు పండెను. పరి క్రిందటి సంవత్సరం 1 లక్ష 92 వేల టన్నులు పండగా యీసంవత్సరం 92వేలు మాత్రమే పండెననిక లెక్కరు అన్నారు. కాబట్టి జిల్లానుండి యితర ప్రాంతములకు ధాన్యము యెగుమతులు లేకుండేటి జిల్లా ఆహార పరిస్థితి కొంచెము తృప్తి కలుగవచ్చునన్నారు.

పట్టణము 1 ప్రాము ప్రకారము పెరుగుటకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలియజేశారు. ఇంకా నగరము చేతి పరిశ్రమలు వస్త్ర ప్రదర్శనశాలను, కార్మిక

(4 వ పేజీ చూడుడు)

మన నాయకులు-7

డాక్టరు ఎం. చెన్నారెడ్డి-3

(శ్రీ దివాకరుని వేంకటసుబ్బారావు)

ఈ జాతకునకు ప్రాప్తించే మహాయోగములు:-

8 విపరీత రాజయోగము-కాలిదాసు మతానుసారమున-

శ్లో॥ రంధ్రేశే వ్యయస్థగో రిపు
సితౌ రంధ్రేశ నామేజాస్థితి
జంపోలోపతిథైవరంధ్రరిపుభేయస్యాస్థి
తస్మిన్ వదేత్
అన్యోన్యర్క్షగతౌ పరిక్షణయుతౌ జాత్యా
న్త్యైరయుగ్దృష్టితౌ జాతోసౌ నృపతిః ప్రశస్త విభవో
రాజాధిరాజేశ్వరః

షష్ఠాష్టమ వ్యయాధిపతులు ముప్పురు పరివర్తన పొందుటగాని పరస్పర దృష్టి గలిగియుండుటగాని ఇష్టురులని ఈ స్థానములగు 6.8.12 లందు స్థితిపొందుటగాని సంభవించగా, ఇతర గ్రహసంబంధము ప్రాప్తించకుండిన ఈ యోగము ప్రాప్తించును. ఇట్టి జాతకులు నిరంకుశ ప్రభువులు, కీర్తిమంతులు. ధనవంతులు. ఈజాతకమందు షష్ఠాధిపతికి వ్యయమందు, అష్టమాధిపతి కుజుడు షష్ఠభావమందున్నాడు. వారలకు పరస్పరదృష్టి ప్రాప్తించింది ఏ ఇతర గ్రహసంబంధము ప్రాప్తించలేదు. ఇందు తృతీయ అష్టమాధిపత్యమునే పూర్ణ ప్రాప్తి యగు కుజుడు షష్ఠమందు స్థితిపొందుట అత్యంత పాపము: అట్లే పంచమ షష్ఠాధిపత్యం గల శనికి ఉత్తరాధిపత్యము షష్ఠస్థానమునకు ప్రాప్తించి పాపగ్రహపరివేష్టితుడగుట కూడా పాపకారణము. పైవిధమున అత్యంత పాపులగు ఈ రెండు గ్రహములు పాపస్థానగతులై పరస్పర వీక్షణలేకుండుట వీరు సహజశత్రువులేకాక అధిశత్రువులవలెనే గనుపించిన ఈ యోగ ప్రభావమునే రాజ్యాలాభము. ఉన్నత పదవి ఈ జనిదశయందు ప్రాప్తించుట విశదమైనను, ఈ స్థితి ప్రాప్తించుటకు ప్రబలశత్రువులుగా భావింపబడినవారు కారకులగుదురు. గాన ఈ జాతకమందు శత్రువృద్ధి సూచించుచున్నను ఆశత్రువులుగా భావింపబడువారు యోగకాలమునకు ఈ జాతకునకు ప్రాప్తింపనున్న రాజయోగమునకు పరికరించుట దైవనిర్ణయమని ఈ శాస్త్ర ప్రమాణములత్యంతం శ్లాఘనీయములని ఋజువుపరచుచున్నది.

9. మహాయోగము- చతుర్థ దశమాధిపతులకు బుధగురుల పరివర్తనచే ప్రాప్తించినది. ఈయోగము అత్యంత శుభప్రదమనుట సర్వజ్ఞులసమ్మతము. ఈ జాతకమందు ఉభయకేంద్రాధిపత్య పాపమొందిన బుధ, గురులచే ఈ యోగము ప్రాప్తించుట గమనీయాంశము. ఉభయకేంద్రాధిపత్యపాపులకు సమాలక్షణుల విషయమునవేంకటేశ్వరుడైనట్లుగా

శ్లో॥ కేంద్రాధిపత్య దోషస్సులవాన్
గురు శుక్రయోః

మారకత్వేవిచతయోః మారక స్థాన సంస్థితిశ్చతి చెప్పియున్నారు.

ఈ శ్లోకానుసారమున కేంద్రాధిపత్య దోషము గురు, శుక్రులకధికమని వారు మారక స్థానములందు స్థితి నొందితి ప్రబలమారకులగుచున్నారని ప్రమాణము ఈ హంశమును "రాజయోగములు" అను గ్రంథమున వివరించియున్నాను. స్థలాభావ హేతువును గమనించి ఇచట సూత్రముగా తెలుపుచున్నాను ఈ శ్లోకమందు వివరింపబడిన క్రమమున గురువు ప్రబలపాపి. ఈ జాతకమందు గురువు రాజ్యభావమందున్నాడు. అష్టమాంగ చక్రమును విచారించిన గురునకు తృతీయ స్థితి పర్వది సంకేతమగు ధనస్సునందు అధిక బలయుక్తుడై యున్నాడు. గాన గురువు ఈ జాతకునకు ప్రబలమారకుడనుట నిస్సందేహము, ఈ గ్రహము రాహు నక్షత్రగతుడైనందున రాహువు అష్టమాంగమందు నవమ స్థితి నొందినందున, గురు రాహువు సంబంధము మారక ప్రదమగుచున్నది గురు దశగతించిది. అందుమారకము ప్రాప్తింపలేదు. లగ్నాధిపతి, పంచమాధిపతి మిత్రులగుటచే ఈ జాతకునకు సంతాన సౌఖ్యముండుట విశదము. ఈ జాతకునకు ప్రాప్తించు సంతాన అభివృద్ధి కొంత ఆటంకపరచినను, శని సంబంధ మొందుట ప్రాప్తాయుష్యము చే ప్రాప్తించిన సంతానము ఉన్నతమగు గౌరవ స్థానమాక్రమించనగునని చెప్పవలెను ఇందలి వివరములు వ్యాసవిస్తరణ భీతిచే వివరింపబడుటలేదు.

11 లగ్నాత్తు తృతీయాధిపతియగు కుజుడు పాప స్థానగత షష్ఠభావమందున్నందున వ్యతి యోగము ప్రాప్తించినది. అట్లే అష్టమాధి పతి షష్ఠమందున్నందున వ్యయమందున్నందున హర్ష యోగము ప్రాప్తించినది.

శ్లో॥ అరిపతి కూతః సహజాల్పహీనో
మనసిలిఖజ్ఞో హాకలవిత్తః అనుచిత
కర్మ శమనరాశ్యో విక్రమగుణః
స్వాదితి మృతియోగః

శ్లో॥ సుఖ భోగ భాగ్య దృఢగాత్ర
సంయుతో నిపిశాహిశో భవతి
పావ భీవః వదిత ప్రభావ ఆవ
వల్లభో ధనద్యుతి మిత్రకీర్తి సుత
వారిత్ర హర్షజః

శ్లో॥ దీర్ఘాయుష్మాన్ హాకమతిరతయః
శ్రీ మాన్ విద్యాసుత ధన సహితః
సిద్ధారంభో జితరిపురమతో విభ్రాం
జాశ్చః ప్రభవతి సరలః

ఇందు చెప్పబడిన భావముల సన్నయించుటచే మృతియోగము శత్రుపీడ. తీవ్రబుద్ధి బలహీనత మొదలగు ఫలములను; సుఖము, ఆరోగ్యము, శత్రువిజయము, పావకగ్రహంలందు ధీతి సజ్జన సహవాసము ధనాది సర్వభోగములను; దీర్ఘాయువు స్థిరచిత్తము. ఆదృష్టము, విద్యావినయ సంపత్తి, సంతానము. శత్రువిజయము, ధనము, కీర్తి మొదలుగాగల ఫలముల నివ్వగలవు. ఈ యోగ సంపూర్ణ ఫలముల, మహాపురుషాది యోగములను గ్రంథమందుగాననగును. ఇందు ప్రాధాన్యత వహించు శత్రుపీడ, శత్రు విజయము. ధనము, స్థిరచిత్తము, సంతానము మొదలగునవి గమనార్హములు. గాన ఈ జాతకమునకు శత్రు ప్రాబల్యత, శత్రువిజయమూలక లాభముతప్పవు. ధనయోగము ప్రాధాన్యము వహించుచున్నది. ధనస్థానాధిపతి దశకారకునకు షష్ఠాష్టమస్థితి నొందుట, హోరయందు శని ధనహోరయందుండుటగమనించిన శత్రుమూలక ప్రభావమునే ధన, రాజయోగములు వృద్ధినొందుట విశదము. లగ్నాధిపతికి శత్రువగు గురువు నీచస్థానక స్థితి నొందుట, ఈ రెండు గ్రహములు ప్రధాన కేంద్రవర్తులగుట గమనించిన శత్రువులు గురు ఆధీనమందుండువారని అనగా ధనర్మాన లగ్న జాతకములగుటలేదా ధనర్మాన్నములు చంద్రరాశి గలవారగుట గాన్నించును. ఇందు చంద్రగురులు ఏకభావగతులై లగ్నాధిపతి సమసప్తక స్థితినొందుట విశేషము చంద్ర లగ్నాత్తు ప్రాప్తించిన రాధియోగము విశేషము. గాన తన్మూలమున ఫలములు రాజ్య, ధన లాభములకు దారితీయును.

(సశేషము)

క్రొత్తది!

తలనొప్పా? రొంపా? ఫ్లూ?

అవెదన్®

అద్భుతమగు 'ఎపెప్'తో త్వరగా, సురక్షితముగా, నిశ్చయముగా తగ్గిపోవును

[illegible] అదుపాటు దైనది. దీనిని వాడి చూడండి. తల నొప్పి, [illegible] పోటు, పళ్ళ నొప్పి, కండరముల నొప్పి, రొంప, ఫ్లూ మరియు బాధగా నుండు రోజులలోను శీఘ్రమైన, చాలా పేపుపుంటే నివారణకు అవెదన్ స్పెషల్ వారిచే తయారు బడినది.

అవెదన్ సాటిలేనిది! ఇది అద్భుతమగు ఎపెపితో సురక్షితముగా, శీఘ్రముగా, ప్రజాపయముగా బాధను నివారించు ఇతర ఔషధములను కలిపి తయారు చేయబడినది.
అవెదన్ నిరపాయమైనది, ప్రభావవైనది, అలవాటు అవనిది, తక్షణము స్వీకరించుటకు విలైన బాధ నివారిణి.
మోతాదు 1-2 బిళ్లలు
బిళ్లకు ఇంచుమించు 8 పైసలు మాత్రమే!

అవెదన్®

నిమిషాలలో పనిచేయును. విశ్రాంతి గంటల కొలది వుంచును!

SQUIBB®

®ఎం కె ఎం పి మాత్రమే
[illegible] దీని పనితీరుగుంపబడి
కె కె ఎం పి పై పెట్టు అవ్వబడినది.

—(సినీమా ప్రతినిధి)—

కన్నెమనసులు

కాబూమూవీస్ "కన్నెమనసులు" చిత్రం ప్రేక్షకాదరణ చూరగొనగల వాణిలతో నిర్మిత దర్శకుడు శ్రీ కె. విశ్వనాథ్ పి. మహాదేవన్ పి. నాగేశ్వరరావు నిర్మాతలు తెలుస్తున్నది. "ఓటో తమ్మదేవా" అనే పల్లవితో అరుదైన రెండు పాటలు బాగుగా మహాదేవన్ వాణితో దర్శకుడు శ్రీ అడుర్తి సుబ్బారావు సుశీల-ఘంటసాల గాత్రధారణతో సంధ్య, శాంమోహన్‌ల సోలో గీతాలుగా చిత్రీకరించారు. "చుక్కలాంటి చిన్నాడు" అనే గీతాన్ని శ్రీ కోసరాజు వ్రాశారు; సుశీల, జానకి పాడగా సుకన్య తదితరులతో చిత్రీకరిస్తున్నారు. సుకన్య, సంధ్య పాత్రలకు గాను దాశరథి "చిత్రంగా ఉన్నదే వేలా", "పిల్లపూలా" అను రెండు గీతాలు బాగుగా సుశీల పాడారు. ఘంటసాల గాత్రంతో శాంమోహన్ పాత్రకోసం ఆత్రేయ వ్రాసిన రెండు పాటలు "ఓ హృదయం లేని ప్రియురాల" "ఈ ఉదయం నా హృదయం" రికార్డయ్యాయి. మరో రెండు పాటలు ఇంకా రికార్డు కావలసి ఉన్నాయి. కన్నెమనసుల్లోని ఈతొమ్మిదిపాటలూ తొమ్మిది రసాలను పోషిస్తూ చిత్రీకరించబడుతున్నవని కూడా తెలుస్తున్నది. తారాగణంలో కృష్ణ, సుకన్య, శాంమోహన్, సంధ్య, సూర్యకాంతం గుమ్మడి, చలం, చలపతిరావు, పుష్పకుమారి, వెంకటేశ్వరరావు, ఏవీఎస్, కృష్ణమూర్తి, జానియర్ భానుమతి పాంధి ఉన్నారు. రచన శ్రీ ఎస్. ఆర్. నంది. విడుదల శ్రీ ఫిలింస్.

శ్రీకృష్ణ తులాభారం

మోడర్న్ ప్రొడక్షన్స్ వారి "శ్రీకృష్ణ తులాభారం" చిత్రం మహోత్సవం ఇటీవల నిరాడంబరంగా జరిగింది. తొలిపాటుగా కృష్ణుడుగా ఎన్. టి. రామారావు పాల్గొన్నారు. వసంతకుడుగా పద్మనాభం మరి కొన్ని పాత్రలలో పాల్గొన్నారు. శ్రీ నాగిరెడ్డి క్లాప్ కొట్టగా నిర్మాత శ్రీ డి. రామానాయుడు కుమారుడు సురేశ్ బాబు కెమెరా స్విచాన్ చేశారు. కృష్ణుని ఉద్యానవన దృశ్యంలో "ప్రేమదంగూడి" అనే పద్యం తర్వాత రెండుదిపాల మెడ్యాలులో ఎన్. టి. ఆర్.తో చిత్రీకరించారు. స్వర్గీయ ముత్తరాజు సుబ్బారావు రచించిన కృష్ణతులాభార వాటకంలో ప్రసిద్ధిగన్న 18 పద్యాలు ఇప్పటికి రికార్డయ్యాయి. "మీరజాలగలడా" గీతం కూడా సుశీల పాడగా 7వ తేదీన రికార్డు చేశారు. దర్శకత్వం శ్రీ కమలాకర కామేశ్వరరావు రచన నిముప్రాల రామబాబార్య, సంగీతం పెండ్యాల; నృత్యాలు కె. ఎస్. రెడ్డి, కెమెరా అన్నయ్య, తారాగణం: ఎన్. టి. రామారావు (కృష్ణ), అంజలీదేవి (రుక్మిణి), అమున (సత్య), శాంతారావు (నారద), రాజబాబు (ఇంద్ర), పద్మనాభం (వసంతక), మిక్కిలినేని (వసుదేవ), ఎస్. వరలక్ష్మి (శచీదేవి), ఎల్. విజయలక్ష్మి (రంభ), జయంతి-అమరాధ (కృష్ణ భార్యలు), బాలశ్రీ (నళిని), ఋష్యేంద్రమణి (దేవకి), నిర్మల (అదితి), మీనాకుమారి (రుక్మిణి చెలి).

భక్తపోతన

విజయవాడ సామ్రాజ్య చిత్ర ప్రొడక్షన్స్ వారి పోతన దేవరాయల ముత్యాలశాల పెట్టు మీద ఇటీవల ఫ్రాంక్ ఫిల్మింగ్ వారి భక్తపోతన దృశ్యాలు కొన్ని చిత్రీకరించారు. ఈ ముత్యాలశాలలో రాయలవ్యక్తి నాగుని ప్రియురాలైన హేమాంగినిగా పద్మిని కూచిపూడిశైలి నృత్యం చిత్రీకరించారు కూడా ఈనెలలో మెడ్యాలు పూర్తి అయ్యేసరికి చిత్రం సగానికి పైగా పూర్తి అవుతుంది. దర్శకుడు శ్రీ జి. రామినీడు, సంగీతం ఎస్. రాజేశ్వరరావు, తారాగణం: గుమ్మడి ఎస్. వి. రంగారావు, పారవాధ్ బాలయ్య, చలం, ప్రభాకర్ రెడ్డి, జగ్గయ్య, గవరాజు, అంజలీదేవి, పద్మిని, జయశ్రీ, వాసంతి, శారద, బేబీరోహిణి, గెస్టు పాత్రలు లోతపల్లి బాబు (శ్రీరాముడు), సావిత్రి (సంగీతి) పద్మశ్రీ టి. విశ్వేశ్వరరావు.

బీబీనాచారి

హైదరాబాద్‌లో ధనంజయ ప్రొడక్షన్స్ అను సంస్థ వారు "బీబీనాచారి" పేరుతో ఒక చిత్రాన్ని నిర్మాణం పోతున్నారు. ఈ చిత్రం శ్రీ వి. సుబ్రహ్మణ్యం దర్శకత్వాన నిర్మాణము లో శ్రీ వి. గాయపడిన నాయకుడు చికిత్సాలయములో తోలుకొంటూ మధుర స్మృతులకు లోనౌతాడు. ఆనందమైన యౌవనకాలంలో జీవితాన్ని గుర్తుకు తెచ్చుకున్న సంఘటనలు గుర్తుకు వస్తాయి చివరకతడు సమర రంగములో పిరస్కారాన్నలంకరిస్తాడు. ఈ చిత్రములో యోధుని రామారావు, రాజశ్రీ, జి. వరలక్ష్మి, ముక్కామల, పద్మశ్రీ వాగయ్య, రేలంగి, గిరిజ, శాంతారావు మున్నగు వారు మరికొన్ని పాత్రలకు కొత్త వారిని ప్రవేశపెట్టి ప్రోత్సహించాలని ఉద్దేశించినట్లు నిర్మాత శ్రీ బి. వి. రాజు తెలియజేస్తున్నారు.

దిల్ దియా-దర్ద్ లియా

బహుశాలముగా ఎదురుచూస్తున్న కిషోర్ ప్రొడక్షన్స్ వారి "దిల్ దియా దర్ద్ లియా" చిత్రం పూర్తి అయి విడుదలకు సిద్ధమౌతున్నది. ఇందులో అతి క్లిష్టమైన భావ సంఘర్షణాత్మకమైన విధాన పాత్రను దిలీప్ కుమార్ పోషించారు. మూడు సంవత్సరాలు నిర్మాణంలో ఉన్న ఈ తుమ్మన్ కలర్ చిత్రానికి దేశ వ్యాప్తంగా భారీ యెత్తున విడుదల ఏర్పాట్లు సాగుతున్నాయి నాయికా పాత్రను ఏహీరా రెహమాన్ పోషించింది ఇంకా శ్యామ, హాణ్, జానీవాకర్, నవీన్, నజీమ్, ఎస్ వాజిర్, రాణి నటించారు. దర్శకత్వం ఎ. ఆర్. కర్దార్. సంగీతం నౌషాద్, పాటలు షకీల్ బదాయునీ.

రామరాజ్య

శ్రీప్రకాశ్ పిక్చర్స్ వారి ఈస్టమన్ కలర్ "రామరాజ్య" వేగంగా కొనసాగుతున్నది. ఇటీవల రామాదేశాయి రచించిన సీతాదేవి కథవారగారం సెట్ మీద కొన్ని దృశ్యాలు దర్శక నిర్మాత శ్రీ విజయభట్ తీశారు- "సీత" చిత్రం నిర్మించిన విఖ్యాత ప్రముఖుడు శ్రీ దేవకీనందన్ ఆ సెట్టు విచ్చేసి చిత్రీకరణను చూసి శ్రీ విజయ్‌భట్‌ను అభినందించారు- "రామరాజ్య" చిత్రాన్ని భారతీయ సంస్కృతి ధర్మ బద్ధంగా నేటి ప్రేక్షకులకు అందజేస్తున్నందుకు శ్రీ దేవకీనందన్ హర్షించారు- తారాగణం; బి వా రా య్ (సీత), కుమార్ (రాముడు), అనిల్ కుమార్ (లక్ష్మణ) పద్మాదేవి, (కౌసల్య), బదరీ ప్రసాద్ (వాల్మీకి), వేదపురి (వసిష్ఠ), కనయ్యాలాల్ (ధోబీ), అరుణా రాయ్ (ధోబిని). మంజరి (చిత్రలేఖ) దేవీ ఫరీదా, భావన (వాసంతి రెండు వయస్సుల్లో) జయ-విజయ్ (లవ-కుశులు) సంగీతం వసంత్ దేశాయి- పాటలు భరత్ వ్యాస్ కెమెరా ప్రవీణ్ భట్-

మమత

బెంగాల్ స్టుడియోస్‌లో నిర్మాణమైన తొలిరంగుల హిందీ చిత్రము "మమత" ఈనెలలో విడుదలకు సిద్ధమవుతున్నది. దారు చిత్రాలవారి ఈ చిత్రము దేవధ్వ సంగీతము ఇటీవలగా బొంబాయిలో పూర్తి చేయబడింది మద్రాసు కెమిస్ట్రీలో ప్రాసెసింగ్ జరుగుతుంది. ఈ విధముగా మమత చిత్రము దేశములోని మూడు ఫిలిం నిర్మాణ కేంద్రాలమీద కలుపుతున్నది. సంగీతం రోషన్, పాటలు మజ్రూ. తారాగణం ఆలోక్ కుమార్, దర్శేందర్, సుచిత్రా సేన్ (తల్లిగా కుమారిగా కూడా ద్విపాత్రాభినయము చేసింది), జేడ్, అనిత్ సేన్, ప్రతిమాదేవి, చమన్ పురి, ఛాయాదేవి, పరీక్షవ్యాల్, కుందన్, విజోర్ శర్మ, బలరాజ్ మెహతా, శాలీహాద; సంభాషణలు కమల్ చంద్ర (డాక్టర్ నీహార్ రంజన్ గుప్త నవల ఆధారము), దర్శకత్వము: అనిల్ సేన్.

చలేహై ససురాల్

కృష్ణదేవ్ ప్రొడక్షన్స్ వారి హాస్య మయ అనురాధ వరోధక చిత్రము "చలేహై ససురాల్" త్వరలో రిలీజ్ అవుతుంది. ఇందులో భగవాన్, చంద్రశేఖర్‌లు విచిత్రాక్షులుగా నటిస్తారు రహస్య వ్యాపారస్తుల బృందంనుండి తప్పించుకోడానికి విచిత్రాక్షులుగా నటించిన వీరు విచ్చామనుభవిలోచేరి చివరకు పిచ్చివాళ్ళవుతారు. దర్శకత్వం విఖ్యాత ధర్మకుమార్, సంగీతము వి. అర్జున్ పాటలు కమర్ జలాలాబాది తారాగణం: చంద్రశేఖర్, భగవాన్, హెలెన్, మధుమతి, అరుణా ఇరాని, సుందర్, షేరీ మిర్జాముషఫ్, షేక్, నీలం.

సమర చిత్రం "తాయ్, ఉనక్కాకే!

ప్రసిద్ధ కవి కన్నదాసన్ తమిళములో సర్జిస్తున్న దేశభక్తి ప్రధానమైన యుద్ధచిత్రము "తాయ్ ఉనక్కాకే" "(అమ్మా నీకోసమే!) చిత్రము పద్మశ్రీ శివాజీ గణేశన్ ఒక పాత్రకు టాక్ ను ప్రతిఘటించటము ఇటీవల చిత్రీకరించబడింది. సమర రంగములో తీవ్రముగా గాయపడిన నాయకుడు చికిత్సాలయములో తోలుకొంటూ మధుర స్మృతులకు లోనౌతాడు. ఆనందమైన యౌవనకాలంలో జీవితాన్ని గుర్తుకు తెచ్చుకున్న సంఘటనలు గుర్తుకు వస్తాయి చివరకతడు సమర రంగములో పిరస్కారాన్నలంకరిస్తాడు. ఈ చిత్రములో యోధుని రామారావు, రాజశ్రీ, జి. వరలక్ష్మి, ముక్కామల, పద్మశ్రీ వాగయ్య, నటిస్తున్నది. ఈమెకుగాను, ఈ చిత్రములో

ప్రవంచ సుందరిగా ఎన్నికయిన బెస్లీలాగ్లే ఒక ఫ్యాషన్ ప్రదర్శనలో సైకిల్ మీటు ధరించి లండన్ వీధుల్లో సైకిల్ తొక్కుతున్నప్పటి చిత్రము.

ప్రత్యేకముగా ఆంధ్ర, తమిళ, కన్నడ, కేరళ ప్రాంతనృత్యాలతో కూడిన ఒక నృత్యాన్ని ప్రవేశపెట్టారు.

ఈచిత్రములో ఇంకా తెమిని గణేశన్, శ్రీమతి సావిత్రి, దేవిక, వాగేశులు గూడా ప్రముఖ పాత్రలను నిర్వహిస్తున్నారు.

"ది స్పైహూ కేమ్ ఫ్రమ్ ది కోల్డు"

కేమ్స్ కాండ్ గూఢచారి చిత్రాలంటే ప్రేక్షకులకు చాలా ఇష్టమనడానికి సందేహములేదు. అయితే ఈ చిత్రాల్లో వాస్తవిక కంటే కల్పన ఎక్కువ. ఈ వరుసలో కిందటి సంవత్సరం నిర్మించిన "ది ఇప్క్రెస్ ఫయిల్" చిత్రము చాలా డబ్బు చేసుకున్నది. అంతకంటె ఒక అడుగు ముందుకు పోయిన ఫిలిం

ఆలోచనల తీగెలు

చిన్నితమ్ముళ్లూ,
చిట్టి చెల్లాయిలూ!

ఆలోచనలు చిన్నవాళ్లకూ, పెద్దవాళ్ళకూ, అందరికీ వస్తూంటాయి కదా; అంటే-ఎవరి ఆలోచనలు వాళ్ళవే ఎవరి సంగతులమీదుగా వాళ్ళు ఆలోచనలు చేసుకుంటూ ఉంటారు. మరీ చిన్నపిల్లలు ఆలోచిస్తూ ఉన్నప్పుడు చాలా చిత్రంగా కనపడతారు వాళ్ళు ఏదో ఆలోచిస్తున్నప్పుడు వాళ్ల కళ్ళు చూస్తే వాళ్ళు ఏదో ఆలోచిస్తున్నట్టు మనకు తెలిసిపోతుంది. వాళ్ళు తమ ఆలోచనలను మాటల్లో పైకి కూడా అంటూఉంటారు. ఒక అబ్బాయికి మూడేండు వయస్సుంటుంది. వాడు రాత్రి పూట అరుదయట మంచంమీద వెల్లకిలా పండుకొని ఉన్నాడు. వెన్నెల పోయిగా కాస్తూఉంది. ఆ అబ్బాయికి కనపడుతున్న ఆకాశం చాలా అందముగాఉంది. నక్షత్రాలు కూడా మెరుస్తున్నాయి. ఆకాశం నీలముగా ఆకాశక్కడా దూదిపింజల్లాంటి మబ్బు తీగలూ తళుకు తళుకు అటూ మెరుపు చుక్కలూ, చుక్కల్లో రాజులాగా చందమామ గుండ్రగా కదులుతూ ఉండటం చూశాడు! ఆ అబ్బాయికి ఇక ఆలోచనలేమి తక్కువ?

ఎలా ఆలోచించాడంటే-అహా! చందమామ ఎంతబాగున్నాడో! ఎంత పెద్ద బంతి! ఆడుకోటానికి నాకు ఆ చందమామ దొరికితే ఎంత బాగుంటుందో! ఎలా దొరకుతాడబ్బా! అందుబాటూ అంటే అందదు ఎత్తుపైన ఉన్నాడో! ఎలా ఆ చందమామను దొరికించుకోవటమో.... అందని వస్తువుల్ని ఎలా అందుకుంటారు మామూలుగా?-చెట్టు నున్న బాదంపండు అయితే కాయ తుంచి, కాని పచ్చికాయ ఐతే రాలదు. అప్పుడన్నయ్య ఏం చేస్తాడంటే ...ఒక గడ తెస్తాడు, ఒక చిన్న పుల్లతెచ్చి ఆ గడకు పైన విరిచి కడతాడు. ఇక ఆ గడను పట్టుకొని ఆ బాదంచెట్టుపై ఆ కాయకనపించిన కొమ్మకోసి దూర్చి ఆ కాయను గడ కొక్కానికి తగిలించి లాగుతాడు! కాయ కిందపడుతుంది!! ఇలా ఎన్నో కాయలు రాలుస్తాడు. ఇట్లో అందరికీ పెడతాడు, పేదపాలకులకిస్తాడు అయితే బాదం కాయల విషయంలో ఒక చిక్కుకూడా ఉంది చెట్టుకు వక్కగా ఒక కాయఉంది. ఒక్కొక్కసారి బాదంకాయను రాల గొట్టటంలో అదిపోయి ఆ కాయిలో పడిపోవటము కూడా జరుగుతుంది వెంటనే అన్నయ్య ఏం చేస్తాడంటే ఒక కొక్కెనతెచ్చి కాయిలోని వేస్తాడు. కొక్కెన తాడు చేతిలోనే ఉంచుకుంటాడు. ఆ తాడును అటుతిప్పి, ఇటుతిప్పి ఆ కొక్కెనలోకి ఆ బాదంకాయ వచ్చేటట్టు చేస్తాడు! ఐస్! కొక్కెనలోకి బాదంకాయరాగానే గబగబాలాగి కొక్కెనను పైకి తోడేస్తాడు! కొక్కెన చేతికి అందటమే ఆలస్యం నోట్లో తేలుతున్న కాయ మనచేతికి వచ్చేస్తుంది!!

అలాగే ఈచందమామలోనూ గూడ ఒకగడ తయారుచేయా! బాదంకాయలుకోసే అంత చిన్నగడకాదు, పెద్దగడ. అకాశానికి భూమికి మధ్య పోయేంత పెద్దగడ! ఓహో! ఎగ్గిగడలను కలిపితే అంతపెద్దగడ అవుతుందో!! అంతపెద్దగడ తయారుచేయటమే ఆలస్యం చందమామను బాగా గొలాన్నమాటే.-ఈ విధంగా ఎవరు గెలిచాడు తన ఆలోచనలు!

మరీ చిన్నపిల్లలూ ఎలా ఆలోచిస్తారో చూశారా?

ఇంకా కొంచెం పెద్దపిల్లలు చదువు సంగతులు, ఆటల సంగతులు ఆలోచిస్తూ ఉంటారు. పెద్దవాళ్ళు వాళ్ళ వ్యవహారాలను గురించి ఆలోచిస్తారు.

ఎవరిఆలోచనలో వాళ్ళు ఎంతదూరమైనా ముందుకు పోవచ్చుగదూ!

—'అన్నయ్య'

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

20-3-1966 ఆదివారము నుంచి 21-3-96 శనివారము వరకు

గ్రహగతి: వృషభములో రాహువు 21 వరకు గురుడు, మిధునములో 24 నుంచి గురుడు – వృశ్చికంలో కేతువు - మకరములో శుక్రుడు – కుంభములో శని మీనంలో రవి, కుజ, బుధులు కుంభ, మీన, మేష, వృషభములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. శాని అనారోగ్యము, విడువని వ్యయము, కలహము, సంతాపము, పాని అవమానము సంప్రాప్తమవుతవి. 23 వరకు ఇనుమడించిన లాభము 24 నుంచి ఇనుమడించిన వ్యయము. అశ్విని - 22 వరకు యత్నీకృత కార్యసాధనము 23 నుంచి ప్రకయ విక్రయ మూలకధన లాభము. 23 బంధు దర్శనము పుణ్యకర్మాచరణ. భరణి - 22 వరకు మూతన కారణ నిర్మాణము 23 నుంచి మిత్రజన వశకార్యానుకూల్యము. 24 ఇష్టమిత్ర గోష్ఠి విచిత్ర వస్తు సందర్శనము. కృత్తిక - 22 వరకు ప్రయత్నముతో కార్య సాధనము 23 నుంచి యత్నకార్యదీక్ష. 20 ఇష్టమిత్రగోష్ఠి. వింత వార్తలను వినుట. 24 బంధు దర్శనము సంఘములో గౌరవము- 25 ఇష్టమిత్ర గోష్ఠి ఉల్లాసము.

వృషభం

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2. పాదములు

ఈవారములాభముతోప్రారంభమై సుఖాంతమవుతుంది. జయప్రదమైన కాలము- స్త్రీలాభమునమకూరుతుంది. సంతోషము, ఎడతెగకుండా ఉంటుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. శాని వైలము, ద్విగుణీకృత భీతి సంప్రాప్తమవుతవి 23 వరకు ప్రస్పట 24నుంచి లాభము 20, 21 తేదీలు మంచివి- రోహిణి - 22 వరకు అకస్మిక ధన వ్యయము 23 నుంచి యత్నీకృత కార్యసాధనము 20 బంధు దర్శనము ధన వ్యవహారములో ఆలోచన- 26 బంధు దర్శనము వరకజన స్నేహము ఇష్టమిత్రగోష్ఠి, ప్రియవస్త్రధారణ- మృగశిర - 22 వరకు విచిత్ర వస్తు లాభము- 23 నుంచి నూతన కార్య నిర్మాణము- 21 ఇష్టమిత్ర గోష్ఠి, అనర్గళవాక్యాపేక్ష- 25 బంధుదర్శనము వాటకములు వీక్షించుట 26 ఇష్టమిత్రగోష్ఠి, చిత్రవస్త్రధారణ

మిధునం

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు

ఈవారము వాక్కు లత్యముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది- జయప్రదమైన కాలము- శత్రువులు కలిసిపోతారు- సంతోషం అవిచ్ఛిన్నముగా వుంటుంది- శాని హాని, ధన నష్టము, కుటుంబఅరిష్టము, భీతి సంప్రాప్తమవుతవి. 23 వరకు దుఃఖము 24 నుంచి త్రిప్పట- 22, 23 తేదీలు మంచివి- ఆర్ద్ర - 22వరకు రాజకీయ వ్యవహార భీతి 23 నుంచి ప్రయత్నముతో కార్యసాధనము- 21 బంధు దర్శనము శాస్త్ర ప్రవచనగము- 26 బంధు దర్శనము మానసోల్లాసము. ఇష్టమిత్రగోష్ఠి, వినోదక్రీడానక్తి, పునర్వసు - 22 వరకు రాజకీయవ్యవహారాటంకము 23 నుంచి ఆకస్మికధన వ్యయము, 22 ఇష్టమిత్రగోష్ఠి సత్కారాన్నానుకూల్యము, 26 బంధుదర్శనము అన్యస్థల నివాసము-

కర్కాటకం

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి ప్రమోదమో అంతమవుతుంది- లాభప్రదమైన కాలము- శాని కార్యవిఘ్నములు, విడువని వ్యయము, ఇనుమడించిన క్లేశము- దరిద్రదశ, దుఃఖము సంప్రాప్తమవుతవి- 23 వరకు ఇనుమడించిన లాభము, 24 నుంచి ఇనుమడించిన దుఃఖము- 24, 25, 26 తేదీలు మంచివి - పుష్యమి - 22 వరకు రాజకీయవ్యవహారజయము 23 నుంచి విచిత్ర వస్తులాభము. 22 బంధు దర్శనము అప్రియవార్తా ప్రవణము- ఆశ్లేష - 22 వరకు రాజకీయ వ్యవహార జయము 23 నుంచి రాజకీయ వ్యవహార భీతి- 23 ఇష్టమిత్ర గోష్ఠి మహావైకల్యము-

సింహం

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము

ఈ వారము లాభముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది- సంతోషప్రదమైనకాలము. శాని విరోధము, భీతి, హాని, దండుగలు, క్లేశము, అనారోగ్యము సంప్రాప్తమవుతవి 23వరకు ధనసష్టము 24నుంచి లాభము 20, 21, 23తేదీలు మంచివి, మఘ-22 వరకు వ్యాపారాది ఉద్యోగ మూలక ధనలాభము 23నుంచి రాజకీయ వ్యవహారాటంకము. 23 బంధుదర్శనము పుణ్యగాథాశ్రవణము. పుబ్బ 22వరకు సగిక పాపాత్మ సరసల్లాపములియందు ఆసక్తి 23 నుంచి రాజకీయ వ్యవహారజయము. 24 ఇష్టమిత్రగోష్ఠి చపలత్వము. ఉత్తర-22వరకు స్వజ్ఞాకార్యాలోచనము 23నుంచి రాజకీయ వ్యవహార జయము. 23 ఇష్టమిత్రగోష్ఠి అరణ్య వస్తుప్రాప్తి, 24బంధుదర్శనము దేవకార్యక్తి. 25 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము.

కన్య

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. సుఖము ముప్పిరిగొని యుంటుంది. శాని సంతాపము, కలహము, అనారోగ్యము, వ్యసనము సంప్రాప్తమవుతవి 22వరకు సంతాపకరము 24నుంచి ధనసష్టము 20 21,22,23 తేదీలు మంచివి హస్త-22వరకు అకారణ శత్రుత్వము 23నుంచి వ్యాపారాది ఉద్యోగమూల కధనలాభము. 20 బంధుదర్శనము ధన విషయమై ప్రయత్నము 25బంధుదర్శనము క్రయ విక్రయ నైపుణ్యము ఇష్టమిత్రగోష్ఠి స్త్రీసల్లాపము. చిత్త-23వరకు ఆత్మబంధు వైషమ్యము 23నుంచి సంగీత సాహిత్య సరసవల్లాపము లయందు ఆసక్తి. 21 ఇష్టమిత్రగోష్ఠి సాహస కార్యాచరణము. 25 బంధుదర్శనము వాటదర్శనము. 26 ఇష్టమిత్రగోష్ఠి నేత్రాభిరామము.

తుల

చిత్త 3,4పాదములు, స్వాతి,విశాఖ. 1, 2, 3పాదములు

ఈవారము నష్టముతోప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. శుభప్రదమైనకాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. అకస్మాత్ప్రాప్తి యుఃదగదు. శత్రువులు కలిసిపోతారు. శాని పొరపాటు పీడ సంప్రాప్తమవుతవి. 23వరకు హాని, 24 నుంచి సంతాపకరము 20, 21 తేదీలు తప్ప తక్కిన అన్నితేదీలు మంచివే. స్వాతి 22వరకు ప్రాణమిత్ర వైషమ్యము 23నుంచి స్వజ్ఞాకార్యాలోచనము 21బంధుదర్శనము పుణ్యకార్యాచరణ 26 బంధుదర్శనము ధనలాభము. ఇష్టమిత్రగోష్ఠి స్త్రీసౌఖ్యము. విశాఖ 22వరకు క్రయ విక్రయ మూలకధనలాభము 23నుంచి అకారణ శత్రుత్వము. 22ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 26 బంధుదర్శనము సంగీత సరస సల్లాపములు.

వృశ్చికం

విశాఖ 4వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది, సుఖప్రదమైన కాలము. శాని దరిద్రదశ వైకల్యము, అనారోగ్యము, చిత్తచాంచల్యము, ద్విగుణీకృతభీతి సంప్రాప్తమవుతవి. 23వరకు ఆరోగ్యము 24నుంచి హాని 24 25 26 తేదీలు మంచివి. అనూరాధ-22 వరకు మిత్రజన వశకార్యానుకూల్యము 21నుంచి ఆకస్మిక ధనవైషమ్యము. 22బంధుదర్శనము అధిక వ్యయము. జ్యేష్ఠ 22వరకు యత్నీకార్యదీక్ష 23నుంచి ప్రాణమిత్రవైషమ్యము. 23ఇష్టమిత్రగోష్ఠి కలసి వచ్చినవని చెడట

ధనుస్సు

మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ, 1 పాదము

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంపద ఎడతెగకుండా ఉంటుంది- అదృష్టము కలసివస్తుంది- శాని శత్రుభీతి, లోకులు చూపులో చులకనయగుట. క్లేశము సంప్రాప్తమవుతవి-23వరకు దుఃఖము 24నుంచి ఆరోగ్యము- 20,21,26 తేదీలు మంచివి మూల-23వరకు మిత్రజన వియోగము 23 నుంచి ధనవిషయమై ప్రయత్నము. 23 బంధుదర్శనము శరీరశ్రమ. పూర్వాషాఢ-22 వరకు స్వాధికారాభివృద్ధి 23 నుంచి నూతన వ్యాపార ప్రయత్నము 24 ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన క్షేమము ఉత్తరాషాఢ-22వరకు మిత్రజన విరోధము 23 నుంచి ఆకస్మిక రాజపన్నము. 20 ఇష్టమిత్రగోష్ఠి ఘనాహార ప్రయత్నము 24 బంధుదర్శనము దూర వార్తాశ్రవణము, 26 ఇష్టమిత్రగోష్ఠి యత్నీకృత కార్య సాఫల్యము.

మకరం

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోష ప్రదమైన కాలము. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. శాని స్థాన చలనము, నిర్బంధ పరిస్థితి, భేదము, కలహము, శోకము సంప్రాప్తమవుతవి. 23 వరకు ఆపద 24 నుంచి వ్యయము. 26వ తేదీ మంచిది. ఉత్తరాషాఢ-22వరకు మూతన వ్యాపార ప్రయత్నము 23 నుంచి కించిద్ధన లాభము, 22 బంధుదర్శనము అమిత ఆహార భక్షణము, రేవతి - 22 వరకు ఆకస్మిక రాజపన్నము 23 నుంచి యత్నీకృత కార్యాలాభము 23 ఇష్టమిత్రగోష్ఠి బద్ధరము.

కుంభం

ధనిష్ఠ 3, 4పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు

ఈవారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది, లాభప్రదమైన కాలము. వ్యవస్థ వ్యయము ఎడతెగకుండా ఉంటుంది శాని కలహము, భీతి, ఆపద, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 23 వరకు ఇనుమడించిన వ్యయము 24 నుంచి సంపద, 24, 25, 26 తేదీలు మంచివి. శతభిషం - 22వరకు యత్నీకృత కార్యలాభము 23 నుంచి మిత్రజన సల్లాపము. 2 బంధుదర్శనము సుఖభోజనము, 26 బంధుదర్శనము ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి శత్రుగోలత్యము పూర్వాభాద్ర-22వరకు ధనవిషయమై ప్రయత్నము 23 నుంచి వంచకులైన మిత్రులవల్ల మోసము. 22 ఇష్టమిత్రగోష్ఠి కుటుంబసంబంధ వార్తాధారణ. 26 బంధుదర్శనము ఎతిమరపు

మీనం

పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోష ప్రదమైన కాలము. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. శాని స్థాన చలనము, నిర్బంధ పరిస్థితి, భేదము, కలహము, శోకము సంప్రాప్తమవుతవి. 23 వరకు ఆపద 24 నుంచి వ్యయము. 26వ తేదీ మంచిది. ఉత్తరాభాద్ర-22వరకు మూతన వ్యాపార ప్రయత్నము 23 నుంచి కించిద్ధన లాభము, 22 బంధుదర్శనము అమిత ఆహార భక్షణము, రేవతి - 22 వరకు ఆకస్మిక రాజపన్నము 23 నుంచి యత్నీకృత కార్యాలాభము 23 ఇష్టమిత్రగోష్ఠి బద్ధరము.

ప్రగతి పథంలో వరంగల్లు జిల్లా

(మూడవ పేజీ తరువాయి)

సంక్షేమ కేంద్రమును, జైలు కేంద్రమును, వెయ్యి స్తంభాల దేవాలయాన్ని, వాటర్ వర్క్సు కేంద్రమును దర్శించడము జరిగినది.

నర్సంపేట సమితి

నర్సంపేట పంచాయతి సమితి కేంద్రమును సమితిలోని నెక్కొంటి తగరరాయి గ్రామాలను ప్రతినిధులు చూశారు. సమితి అధ్యక్షులు శ్రీ కె. సుదర్శనరెడ్డి బ్లాకు డెవలప్మెంటు ఆఫీసరు శ్రీ బి. కిషన్ రావు స్వయముగా సమితిలో జరిగే అభివృద్ధి కార్యక్రమములను చూపించినారు-సమితిలో ఐదు సంవత్సరములు క్రితము ఎకరము భూమి రు 300.00లుకాని యిప్పుడు 3వేలకు పోయినది- బంజరు భూములను మెట్ట ప్రాంతాలనంతను సాగులోకి తీసుకొనుటకు అవిరళ కృషి జరుగుతున్నది.

వంటలతోపాటు చెరుకు, వరటి: మామిడి, మొక్కజొన్న తోటలను విస్తారముగా పెంచుతూ రైతులు తమ ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నారు- ప్రభుత్వము ప్రసాదించిన జన ఓటు హక్కునుగూడా గ్రామస్థులు సరిగా వెరవెద్దుకొంటున్నారు. గ్రామస్థులను కలుసుకొన్నవ్పుడు తమ ఓటును యెవరికి అమ్ముకుండా తమకు తోచిన వ్యక్తికి ఓట్లు యిచ్చినట్లు చెప్పారు. ఇది ప్రజా స్వామ్య మనుగడకు ఆయువుపట్టు అభివృద్ధి చెందామనే చెప్పుకునేవారు వెనుకబడ్డ ఒరంగల్లుజిల్లా పౌరుల నుంచి యీ విషయములో యెంతేని నేర్చుకోవాలి.

గ్రామాలలో యెక్కడచూసినా పెద్దలయెడ, అధికారులయెడ అతి ధులయెడ గౌరవ సత్కార్యములు కనుపిస్తవి. సమితిలో దాదాపు 70 పేల యెకరాలలో సంటలు పండించబడుతుండెను. సమితిలో చాపల పెంపకమునకు ప్రత్యేక కృషి జరుగుచున్నది. 7 చెరువులలో 1 లక్ష చాప పిల్లలను వేసి పెంచుతున్నారు- సమితిలో 50

టెండర్ నోటీసు

కమిషనర్ ఆఫ్ పోలీస్ హైదరాబాద్ వారికి సిటీ మోంటెడి పోలీస్ హెడ్ క్వార్టర్స్ పేట్లబురుజు హైదరాబాద్-2 గుట్టముల కొరకై తేది. 1-4-1966 పగలు 3 గంటలకుగాని అంతకుముందుగాని సీల్డు టెండరు ఆహ్వానించబడుచున్నది. అదేరోజు 3 గం. కు పైవారిచే తెరువబడును. ఈ దిగువ పేర్కొనబడిన వస్తువును సప్లయిచేయుటకు సంవత్సరము పొడువున అనగా 1-4-1966 నుండి 31-3-1967 వరకు కోరబడుచున్నది.

(1) శవగలు. (2) ఓట్సు. (3) అవిశ మూన (Ram)

టెండరు ఫారములకొరకై మరిన్ని యితర వివరముల కొరకు రు. 1/- ఒక రూపాయి మాత్రమే చెల్లించి కింద సంతకము చేయబడిన వారినుండి కార్యాలయము పనిచేయు రోజులలో ఉ. 11-0 గం. నుండి సా. 3-0 వరకు పొందవచ్చును.

కె. రామకృష్ణచెట్టి, I. P. S.
డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్,
సిటీ పోలీసు హెడ్ క్వార్టర్స్, పేట్లబురుజు
హైదరాబాద్ (ఆం-ప్ర)



మీరు ఎన్నో మైళ్లు ముందువున్నారు!
కారణం
ఇండియా సూపర్ జి17
భారమైన రోడ్డు ప్రయాణానికి
ఉత్తమమైన ట్రక్కు టైరు
ఇండియా టైర్ & రబ్బరు కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
mas. IT. 5503 TEL



కొత్త టైరా
టివియస్ రబ్రెడా?
ఏమో యజమానికే తెలియాలి!

మీరందరి విదితముగనే కాలు యజమాన్లు టైర్లను రిట్రెడ్ చేయించుకొని వాటివల్ల పొందు ప్రయోజనం పొందగోరుతారు. అయితే, రిట్రెడ్ అని స్పష్టంగా కనిపించే టైర్లు వాడటం మీకు ఇష్టముండదు. టివియస్ రిట్రెడ్ టైర్లు కొత్తవిలాగే కనిపిస్తాయి; అవి రిట్రెడ్‌లవి మీకు మాత్రమే తెలుసు.

టివియస్ ఇండియాలో రిట్రెడ్ చేసే సంస్థల్లో కల్లా పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ సంస్థ)

మధురై - కోయంబత్తూరు - మద్రాసు - పుదుక్కోట్టై - పరిక్రమాలు - అడుకళ్ళేరి.



హైదరాబాద్-ఎ

సోమవారం మార్చి 21

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 వందేమాతరం, వార్తలకు వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 లలిత సంగీతం, 7-30 పి వరలక్ష్మి-సంగీతం, 8-00 ఆం-వా, 8-15 సంకీర్తనము, 8-30 అబుల్ హలీంజాఫర్ ఖాన్: సితార్, 9-00 వాతావరణ సూచన, పత్రికా సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (విజయనాడనుండి రిలే), 1-00 ఉస్తాద్ విలాయత్ ఖాన్: ఖయాల్, 1-30 ఆం-వా, 1-40 హిం-వా 1-50 తె-వా, 2-00 హైదరాబాదు లివలె, 2-01 మరాటీ లోకలకు, 2-10 ఉ-వా, 2-30 సితార్, వయొలిన్: నిలయవిద్యాంసులు. 2-30 విసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం: 5-50 పద్యపఠనం, 6-00 ఆం-వా, 6-05 జాతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాదు, కడపలుమాత్రమే), 6-15 జాతీయ వార్తలు, 6-25 పత్రికా శాంతము, 6-30 వ్యావసాయిక విషయాలు (విజయవాడనుండిరిలే), 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు 7-30 విశాల తరంగిణి. రూపకం 7-45 హైదరాబాదులివలె, 8-00విశ్వవిద్యాలయాలకు,8-30 ఢిల్లీ నుండిరిలే, 8-45 విరామ సంగీతము, 8-50 పార్లమెంటులో నేడు, 8-55 టావిక్,ఫరటుదే9-00 ఆం-వా,9-15 ఉ-వా, 9-30 సింహగిరి నాటిక (మదరాసు నుండి రిలే.) 10-30 ఆం-వా 10-35 వాతావరణ సూచన నేటి భావన జనగణమన, విసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (8355 కిలోసై)

హైదరాబాదు మాత్రమే)

ఉ: 6 30 హైదరాబాద్ ఎవలె, 7-45 విసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవలె, 9-00 వాతావరణ సూచన పత్రికా సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

మ: 12-30 హైదరాబాదులివలె, 1-00 వి. వరలక్ష్మి, 1-30 హైదరాబాదు ఎవలె, 2-00 వాతావరణ సూచన, 2-01 వి. ఎస్. లక్ష్మీనారాయణన్, 2-30 విసార సమాప్తి.

60 12 మీ (4990 కిలోసై)

సా: 5-30 హైదరాబాద్ ఎవలె 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎవలె 7-45 వాద్యగోష్ఠి, 8-00 హైదరాబాదు ఎవలె, 8-30 ఫిల్మ్ సంగీతం, 8-50 హైదరాబాదులివలె, 9-15 ఫోక్స్, 9-30 హైదరాబాదు ఎవలె, 10-35 వాతావరణ సూచన నేటిభావన, జనగణమన, పత్రికా సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 వందేమాతరం, శుభోదయం విసారవిశేషాలు6-40ఆం-వా, 6-45భక్తిరంజని (హైదరాబాదునుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా7-15లలితసంగీతం(హైదరాబాద్ నుండిరిలే). 7-30 సంగీత శిక్షణ,7-45 ఎస్. సూర్యనారాయణమూర్తి: క్లారినెట్, 8.00ఆం-వా.8-15 హిం-వా, 8-30 హైదరాబాదులివలె, 9-00 విసార సమాప్తి.

మ: 12-30 కార్మికులకార్యక్రమం 1-00సూర్యనారాయణమూర్తి: క్లారినెట్,1-30 ఆం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన విసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం. పద్యపఠనం (హైదరాబాదు నుండి రిలే), 6-00 ఆం-వా, 6-05 వాద్యబృందం, 6-15 జాతీయ వార్తలు. 6-25 వస్తుశాంతము, (హైదరాబాదునుండిరిలే), 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా. 7-15 దీక్ష (హైదరాబాదునుండిరిలే), 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతము. 7-30 హైదరాబాద్ ఎవలె, 7-45 లలిత సంగీతము: 8-00 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్ నుండిరిలే), 8-30 ఢిల్లీ నుండిరిలే 8-40 చిత్రతరంగిణి, 8 55 టావిక్, 9 00 ఆం-వా,9-15ఫోక్స్, 9-30 సింహగిరి నాటిక (మదరాసు నుండిరిలే), 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, జనగణమన, విసార సమాప్తి.

సెన్సార్‌బోర్డు యూనివర్సిటీ విద్యార్థులపై కుక్కల ఉసిగొల్పు

సాలిస్‌బరీ, మార్చి 19

సాలిస్‌బరీ విశ్వవిద్యాలయంలోని విజ్ఞానశాస్త్ర తరగతులకు హాజరుకాకుండా తోటివిద్యార్థులను నిరోధించడానికి నిన్న రాత్రి ఇక్కడ ఆఫ్రో-ఆసియా విద్యార్థులు లేదీన విదర్శనమదెరగొట్టడానికి పోలీసులుకుక్కలను ఉసిగొల్పారు.

గత రెండు రోజులనుండి యూనివర్సిటీలో జరుగుతున్న అల్లరుల దృష్ట్యా రొడీషియా విద్యార్థి ఊరేగింపులను నిషేధించింది.

జాగ్రత్తావర్యలనిమిత్తం పోలీసులు విశ్వవిద్యాలయ ఆవరణలోకి కుక్కలతోపాటు 9 భూమితవేయు శాలను కూడా నిర్బంధించిపెట్టారు

సమీక్ష:

కాజల్

ప్రాచీనత-ఆధునికత, భక్తిభావం-శృంగార విలాసం, నిస్వార్థత్యాగపేరు-అనుమాన పూరితమైన దాంపత్యబంధం, పాతివ్రత్యం-శాసుబోతుతనం. త్యాగపూర్వకమైనమంచితనం-బ్లాక్ మెయిలింగ్, సంప్రదాయం-హానీమూన్, ప్రకృతి సౌందర్యం-పాసాదవైభవం, ప్రయోజన సంఘర్షణ-భావోద్రేకం మున్నగు పరస్పర విశేషాలనూ జనకూర్చి కనువిందుగా సమర్పించబడిన సినీఫార్ములా పరస్పరాల కల్పనాలోక్ వారి "కాజల్" చిత్రం.

రాణీమా (దుర్గాభోటే) పెద్దజమీందారిణి ఆమె కొడుకు రాజేశ్ (ధర్మేందర్) అధునాతన వధువు భానను (పద్మిని ను) పేమించి పెండ్లాడుతాడు. జమీందారిణి అనుకూలవతిగా రాజేశ్‌ను సోదరుడుగా పేమిస్తున్న ఆ ఇంటి పాత ఉద్యోగి కుమార్తె మాధవి (మీనాకుమారి)ని భాను అనుమానించి దుర్భాషలాడితె ఆమె ఆత్మహత్యకు పూనుకుంటుంది. కానిమోతీబాబు (రాజ్‌కుమార్)అను శాస్త్రిలోతు ఆమెకు కాపాడుతాడు. అది విశ్వాసాంధముగా పరిణమిస్తుంది. మాధవిపట్ల రాజేశ్‌కుగల అభిమానాన్ని పురస్కరించుకొని మోతీబాబు చేస్తున్న బ్లాక్ మెయిలింగ్ పరాకాష్ఠకు వస్తుంది మోతీబాబు రాణీమా అసలు కుమారుడనీ, రాజేశ్-మాధవి పాత ఉద్యోగి సంతానమనీ ఒక పాతగాథ బైటపడుతుంది మోతీబాబు ధనగర్వముతో రాజేశ్‌పై విరోధం పెంచుకొని ఒక ఉదిక్త సందర్భంలో ఆత్మనిని కాల్చబోగా మాధవి అడ్డుకుంటుంది, స్మృతితోల్పోతుంది. చనిపోయిందనుకొని ఢిల్లీ మోతీబాబు పారిపోతాడు. కాని ఆమె క్రమంగా స్మృతి వస్తుంది భర్తను తమిస్తుంది. కథ సుఖాంతమౌతుంది.

మొత్తం చిత్రమంతా తెరపోలేకుండా సాధారణ సరళరేఖలా 19 రీళ్ళు నడిచినా చక్కని ఫొటోగ్రఫీ, ఎన్నుకున్న ప్రకృతి దృశ్యాలు, భావస్ఫోరకంగా ఉన్న మాంటేజ్ పాట్లు, ప్రతిఫేమూ అందంగా కనిపించేందుకు జరిగిన కృషి అద్భుతంగా ఉన్నాయి. (కేమెరా సుధీన్ మజుందార్) సాహిత్ పాటలు, రవి బాణీలు కథాసన్నివేశగుణముగానే ఉన్నాయి. మోతీబాబుగా రాజ్‌కుమార్ చక్కగా నటించారు. అసలు కథ అంటూ ఉన్నచో అది ఈ చిత్రములో ఇంటర్వెల్ నుండి ప్రారంభమౌతుంది. అప్పుడే మోతీబాబు కథలో ప్రవేశిస్తాడు. మాధవిగా మీనాకుమారి తన నవాబు వైఖరిలో నటించింది; రాజేశ్‌గా ధర్మేందర్, భానుగా పద్మిని అనేక గ్లామర్ దృశ్యాలలో విగహపుష్టిగా నటించి 'ఆన్ ఇంపెక్సిస్'గానే ఉండిపోయారు రాజేశ్ అన్నగా వ్యవహరించి మధ్యలో లోట్ రేస్‌లో చనిపోయిన శైలేశ్‌కుమార్ పాత్ర ప్రాధాన్యం కనిపించలేదు. మెహమూద్ - ముంతాజ్‌ల హాస్యం బాగుంది. గుల్షన్‌నందా కథకు ఫణి ముజుందార్ చిత్రానువరణ కావించి కేదార్‌శర్మ సంభాషణలు ప్రధాన 'కాజల్' చిత్రం రాంమహేశ్వరి దర్శకత్వాన పన్నాలాల్ మహేశ్వరి నిర్మాతగా హిందీ చలనచిత్ర ప్రముఖులందరి సమ్మేళనముగా భారీ బడ్జెట్ రంగుల చిత్రంగా తయారయింది.

డి. టి.ఆర్. మిల్లు కార్మిక సమ్మె

హైదరాబాద్, మార్చి 19

యూనియన్ సభ్యత్వము పరిశీలించే సమస్యపై డి టి ఆర్. మిల్లు కార్మికులు ఏప్రిల్ 4వ తేదీ నుండి సమ్మె చేయదలచినట్లు మేనేజిమెంటుకు నోటీసు ఇచ్చారు.

ఏటా హయ్యర్ సెకండరీ పరీక్షల్లో 7 లక్షలమంది తప్పుతున్న వైనం

న్యూఢిల్లీ, మార్చి 19

విద్యార్థులు పరీక్షలలో అధిక సంఖ్యలో ఫెయిల్ కావడం, పరీక్షలో కాలం, ధనం తవిధంగా నష్టం కావడం తనకెంతో బాధను కలిగిస్తూంవుదని నిన్న రాజ్యసభలో విద్యామంత్రి శ్రీ యం. సి ఛాగ్లా తమవిచారాన్ని వ్యక్తంచేశారు.

దేశంలోటటా మొత్తం 14లక్షలమంది హయ్యర్ సెకండరీ పరీక్షలకు హాజరుకాగా 7 లక్షలకుపైగా విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారని రాజ్యసభలో శ్రీ మోహన్ ధారియా విద్యామంత్రి దృష్టికి తెచ్చారు.

పరీక్షల సంస్కరణకై ప్రభుత్వం కృషిచేస్తున్నదని, మూడు సంవత్సరాల డిగ్రీకోర్సును దాదాపు అన్ని విశ్వవిద్యాలయాలు అమలు చేశాయని విద్యామంత్రి వెల్లడించారు.

ప్రతిపక్ష నాయకులతో ముఖ్యమంత్రి సమావేశం

హైదరాబాద్, మార్చి 18

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రతిపక్ష పార్టీల వారికి ధర్మతేజ కంపెనీల వ్యవహారాలనూ, రాజమండ్రి కాగితము మిల్లు వ్యవహారాలను నిన్న వివరించారు.

శాసనసభలో ఇస్మాయిల్ జబీ ప్రస్తావన

హైదరాబాదు, మార్చి 19

మళ్ళామతీరులో రెచ్చగొట్టే ధోరణిలో ప్రసంగించినందుకు, ఇస్మాయిల్ జబీ అనువారిని దేశరక్షణ నిబంధనలకింద అరెస్టు చేశామని ముఖ్యమంత్రి నేడు శాసనసభలో ప్రకటించారు.

వీరిని మేజిస్ట్రేటు వెయ్యి రూపాయల ధరావతు పత్రము పుచ్చుకుని జామీన్‌మీద వదలారని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

జామీన్‌మీద ఉన్న కాలంలో బహిరంగసభలలో ప్రసంగించరాదనీ, రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనరాదనీ, మీన్‌టౌన్ పోలీసు స్టేషనుకు రోజూ హాజరుకావాలని నియమాలు విధించబడినట్లు, వాటిని అతడు ఉల్లంఘించుకున్నట్లు, దాని తగిన చర్యలనుపోలీసులు తీసికొంటున్నట్లుకూడా ముఖ్యమంత్రి చెప్పారు.

నగరం నుండి "సినీ" జనత

హైదరాబాద్, మార్చి 19

హైదరాబాద్ నగరము నుండి ఈ వెలాఖరులో "సినీజనత" అనే ఒక నూతన సినీ పత్రిక వెలువడుతున్నది. శ్రీ వి. లోకేశ్వరరావు సంపాదకత్వంలో వెలువడే ఈ పత్రిక సినీ పరిశ్రమతోబాటు ఇతర రచనలను కూడా అందించగలదని తెలుస్తున్నది.

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ - హైదరాబాదు

ఫోన్ నెంబరు 42252

హైదరాబాదు, మార్చి 19

మిరపకాయలు	290-00	300-00
ఉల్లిగడ్డ	21-00	25-00
చింతపండు	115-00	175-00
నువ్వులు	150-00	180-00
కుసుమలు	103-00	110-00
ఆముదాలు	120-00	123-00
వేరుశనగపప్పు	140-00	150-00
ధనియాలు	235-00	240-00
ఎల్లిపాయలు	60-00	100-00
పసుపుగోల	110-00	120-00
పసుపుకాడి	112-00	117-00
ఉలవలు	63-00	66-00
బెల్లము	38-00	44-00
తయిదలు	63-00	70-00
కందులు పెద్ద	78-00	87-00
కందులు చిన్న	76-00	77-00
పెసళ్ళు	85-00	90-00
మినుములు	78-00	81-00
శనగలు	121-00	125-00
పత్తిగింజలు	67-00	70-00
మినుప పప్పు	103-00	104-00
పెసర పప్పు	122-00	124-00
కందిపప్పు పెద్ద	109-00	110-00
కందిపప్పు చిన్న	98-00	102-00
శనగపప్పు	92-00	98-00
బిస్కీ గోధుమలు	125-00	130-00
శర్బతీ ..	125-00	135-00
ఎర్రివి ..	110-00	120-00
మక్కలు ..	116-00	120-00

నేడే చూడండి నేడే చూడండి

విజయవంతమైన 10వ సంయుక్త వారం

నా: ఎన్.టి. రామారావు, భానుమతి, శాంతారావు, అంజలి, గుమ్మడి, హరనాథ్, జమున, బాలయ్య రాజనాల, వాసంతి, ప్రభాకరరెడ్డి, ముక్కామల, ఎల్. విజయలక్ష్మి.

ప్యాలెస్ హైదరాబాద్ * అంజలి నిజాంబాద్

ప్రతిరోజూ 3 ఆటలు: 2-15, 6-00, 9-30

లక్ష్మి వరంగల్ పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్ సుందర్ ఖమ్మంమెట్ —ఉషా రిలీజ్

3 రోజులు మాత్రమే

శ్రీ ప్రొడక్షన్స్:

శాంతినివాసము

(కొత్త ప్రింటు, తెలుగు)



నా: నాగేశ్వరరావు, రాజసులోచన, శాంతారావు.

అలంకార్-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

3 రోజులు మాత్రమే

రాజేశ్రీ ప్రొడక్షన్స్:

జయం మనదే

(తెలుగు)

ప్రభాత్-హైదరాబాద్

ప్రతిరోజూ 3 ఆటలు:
2-30, 6-00, 9-30

6వ సంయుక్త వారం

డీలక్స్ ఫిల్మ్స్: * దేవర్ *

నా: ధర్మేంద్ర, మర్మిలాటాగూర్, శశికళ, దేవన్ వర్మ, ధుమల్, సులోచన.

సంగీతం: రోషన్ నిర్మాత, దర్శకుడు: మోహన్ సేగల్

అశోక్ హైదరాబాద్ ఆషా శాలిబండ, హైదరాబాద్ నటరాజ్ సికింద్రాబాద్

ప్రతిరోజూ 3 ఆటలు: 2-45, 6-00, 9-30

మరియు గుల్జార్ పరంగాబాద్ గుల్జార్ ఎమ్. పీదర్ సింధ్ లాతూర్ ఫెరోజ్ మహల్ పర్భణి

-మూవీస్ (ప్రయివేట్) లిమిటెడ్ రిలీజ్

6వ సంయుక్త వారం

పూర్తి వినోదాన్నిచ్చే అత్యుత్తమ గాథా చిత్రం.

దర్శన్స్:

ఏ రాత్ ఫిర్ న ఆయేగి

(వయోజనులకు మాత్రమే)



నా: పృథ్వీరాజ్, విశ్వజిత్, మర్మిలాటాగూర్, శైలేష్‌కుమార్, ముంతాజ్, మధుమతి, హెలెన్.

నిర్మాత: దర్శన్ దర్శకత్వం: బిజ్ సంగీతం: ఒ. పి. నయ్యర్

జమ్‌ఖుద్ మహల్ (ఏర్‌కండిషన్డు) హైదరాబాద్ ప్యారడైజ్ (ఏర్‌కండిషన్డు) సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు స్టేట్ - పరంగాబాద్ హబీబ్ - వాంకిడి

—జగత్ పిక్చర్స్ రిలీజ్

25వ రజతోత్సవ వారం!

బసంత్ - హైదరాబాద్

ప్రతిరోజూ 4 ఆటలు: 2-00, 6-00, 9-30

బి. ఆర్. ఛోప్రా వారి అత్యుత్తమ కళాఖండం

బి. ఆర్. ఫిలిమ్స్: **వక్త్** (ఈస్టుమన్‌కలర్)

తా: సునిల్ దత్, సాధన, రాజ్‌కుమార్, షర్మిలాటాగూర్, శశికపూర్, శశికళ.

మరియు 8వ వారం: ముకరం-జాన్లా

8వ వారం: లక్ష్మి-గుల్బర్గా 8వ వారం: అశోక్-నిజామాబాద్

ప్రేక్షకులకు గమనిక

బసంత్ టాకీసులో **నేడే 3 ఆటల**లోను స్టేజి పైన ప్రొడ్యూసర్ బి. ఆర్. ఛోప్రా, దర్శకుడు: యాస్ ఛోప్రా, సంగీత దర్శకుడు: రవి, ఫొటోగ్రాఫర్: ధర్మేంద్ర. నటీనటులు: రాజ్‌కుమార్, శశికపూర్, షర్మిలాటాగూర్, శశికళ, మన్‌మోహన్ కృష్ణ, బాలరాజ్ సహనీలు కనువించెదరు.

—మూవిస్ (ప్రైవేట్) లిమిటెడ్ రిలీజ్

బ్రహ్మోత్సవ సందర్భంలో జరిగిన సాహిత్య సభలు

(గోల్కొండపత్రిక విలేఖరి)

యాదగిరిదేవస్థానం, మార్చి 19

దేవుడున్నాడని అనటమే మతము, మానవాతీతమైనశక్తి ఒకటుందనినమ్మటము, తద్వారా ఆ శక్తిని దేవుడేనని నమ్మి అర్చించటం, ఇవన్నీ మన ఆధ్యాత్మిక చింతనకు మూలకారణాలు మన పూర్వులు, ఋషులు, మహనీయులు అనుభవంతో చెప్పిన విషయాలపట్ల శిక్షణ, ఆ శాస్త్రంపట్ల విజ్ఞాన శాస్త్రపరిపాలనచేయడానికి ఈలాంటి సభలు కృషిచేయాలని ఆకాశవాణిడైరెక్టర్ శ్రీ ఎ. పిరభాకరరావు మొన్న ఆచార్య సాహిత్యసభలను ప్రారంభిస్తూ విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి శ్రీ గోవర్ధనం, నరసింహాచార్యులు అధ్యక్షత వహించారు

శ్రీ మాన్ ఆచ్చివరసింహాచారులు "భరతశక్తి"గురించిప్రసంగిస్తూ ఇలా అన్నారు: శ్రీరాముడు కైకేయికి చాలా ప్రియపుత్రుడు. శ్రీరాముని బాల్యావస్థ కయికేయి వద్దనే చాలా వరకు గడచినది. అలాంటప్పుడు కయికేయి రామున్ని వనవాసానికి పంపటము ఎందువల్ల శ్రీరాముడు ఆదర్శాత్మిని బడయటానికి శ్రీరామునిపట్ల భరతుని భక్తి వెల్లడించడానికి కయికేయి తన కీర్తిని త్యాగం చేసిందని చెప్పుతూ శ్రీరామునిపట్ల భరతునికి గల భక్తి ప్రపత్తుల సోదాహరణంగా నిరూపించారు

శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ "భారత ఆదర్శ మహిళలగూర్చి ప్రసంగిస్తూ" భారత, రామాయణ గ్రంథాలలోని ఆదర్శమహిళల జీవితాలను ఉదహరిస్తూ పెద్దా, నేడూ స్త్రీలోక కళ్యాణరంగంలో సముచిత పాత్రను నిర్వహిస్తూ ఉన్నదని నాగరికత వేయి తలలు వేసిన ఈరోజుల్లో దాని ప్రభావానికిలోనై నాగరికత పేర స్త్రీలు వేషభాషలు మార్చారని అది లోక కళ్యాణం కొరకు ఉపయోగ పడాలని విజ్ఞప్తి చేశారు.

4 వ ప్రణాళికా కాలంలో న్యూస్‌ప్రింటు ఉత్పత్తికి రు. 4 కోట్లు

కేటాయించినట్లు కేంద్ర రేడియో సమాచార శాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ వెల్లడి

మద్రాస్, మార్చి 19

నాల్గవ పంచవర్ష ప్రణాళికాకాలంలో న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీలను నెలకొల్పుటకు 85 కోట్ల రూపాయలు కేటాయించబడిందని రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ పత్రిక ప్రతినిధులకు చెప్పారు.

నేపా న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తిని 80,000 టన్నులనుండి 75,000 టన్నులకు పెంచుతున్నాం కనుక, వచ్చే సంవత్సరం న్యూస్‌ప్రింట్ కొరత కొంత తగ్గవచ్చని మంత్రి చెప్పారు. వచ్చే సంవత్సరం న్యూస్‌ప్రింట్ దిగుమతులు రెండుశాతం పెంచబడుతాయని కూడా కేంద్ర మంత్రి వెల్లడించారు.

వెయ్యికిలోవాట్ల రేడియో ప్రసారయంత్రం కలకత్తా సమీపంలో 1968 తొలి రోజులలో ఏర్పాటుచేయబడుతుందని, తర్వాత ఆరునెలలకు దేశ పశ్చిమ భాగంలో (గుజరాత్‌లో) రెండవ వెయ్యి కిలోవాట్ల ప్రసారయంత్రం ఏర్పాటుచేయబడుతుందని శ్రీ రాజబహదూర్ చెప్పారు.

పత్రికా ప్రచార అంచనాలను అధికంచేసి చెప్పి న్యూస్‌ప్రింట్‌ను దుర్వినియోగం చేస్తున్నా వారిపై తీవ్ర చర్యలు తీసుకొంటానని మంత్రి హెచ్చరించారు. ఇట్టివారి న్యూస్‌ప్రింట్ కోటా సస్పెండ్ చేస్తామని కూడా హెచ్చరించారు.

చిన్న వార్తా పత్రికల దరాపు కమిటి రిపోర్టును పభుత్వం పరిశీలిస్తున్నట్లుకూడా కేంద్ర మంత్రి చెప్పారు.

ప్రధాన వ్యాయమూర్తి, రాష్ట్రపతి ప్రెస్ కౌన్సిల్ అధ్యక్షుని, ఇద్దరు సభ్యులను నియమించవలసి ఉన్నదనీ, ఇదొక మహాసంస్థ అవుతుందనీ, దాని పని విధానంపై భారత పత్రికల భవిష్యత్తు ఆధారపడివుందని శ్రీ రాజబహదూర్ అన్నారు.

అత్యవసర పరిస్థితి దేశ రక్షణ నిబంధనలు

హైదరాబాదు, మార్చి 19

ఉత్తర సరిహద్దుల ప్రాంతంలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నందున మరికొంతకాలం అత్యవసర పరిస్థితి కొనసాగించవలసి వుంటుందని రాష్ట్రముఖ్యమంత్రి నేడు శాసన సభలో చెప్పారు.

నేడు శాసన సభలో ఐదుగురు కమ్యూనిస్టు సభ్యులు, ఇద్దరుస్వతంత్ర సభ్యులూకలిసి తాత్కాలికంగా ఒప్పందము దృష్ట్యా అత్యవసర పరిస్థితిని దేశరక్షణ చట్టాన్ని ఉపసంహరించాలని సభ వారి దృష్టికితెచ్చే తీర్మానాన్ని ప్రతిపాదించారు.

1962 లో చైనా దురాక్రమణ జరిగినప్పుడు రాష్ట్రపతి అత్యవసర పరిస్థితిని ప్రకటించారనీ, ఉపసంహరించే అధికారం, కొనసాగించే అధికారము వారికే ఉన్నదని ముఖ్యమంత్రి వివరించారు, దేశ రక్షణ చట్టాన్ని ఉపసంహరించగల అధికారం కేంద్రానికే ఉన్నదన్నారు.

అత్యవసర పరిస్థితి కొనసాగింపు యెడల వ్యక్తమవుతున్న ప్రజాభిప్రాయం దృష్ట్యా దీనిని ఉపసంహరించాలా లేదా అని కేంద్రం ఆలోచిస్తున్నట్లు పత్రికలవార్తలు తెలుపుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు.

దేశరక్షణచర్యలకు ప్రతిబంధకముగా తయారయ్యే ప్రమాదం ఉన్నదన్న కారణంచేత అతివాద కమ్యూనిస్టులను డిటైన్‌చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ ప్రమాదం లేదని ప్రభుత్వము భావించినపుడు వారిని వదలివేస్తామని అన్నారు, ఆరోగ్య కారణాలమీద 26 మందిని వదలివేస్తూ మార్చి 11 వ నేదీన ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

అమ్మకం ప్రకటన

(విలువైన ఎరువుల అమ్మకం)

ఉప్పల్ గ్రామం నల్లచెరువు ట్యాంకునుండి ఎరువులతియు హక్కును 1-4-66 నుండి 31-3-67 వరకు ఒక సంవత్సరమునకు హైదరాబాద్-2 చార్మినార్, సర్దార్ మహల్, మున్సిపల్ కార్పొరేషన్ డైరెక్టరేట్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో 28-3-66 సోమవారం సా॥ 3-00 గం. బహిరంగ వేలంద్వారా అమ్మబడును.

2 ఉద్దేశ్యంగల పాటదార్లు పాటకు అనుమతించేలోపు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పేర బ్యాంకులో ధరావతు పైకంకింద రు. 200/- నగదు చెల్లించి టెండర్ చేయవలెను. ఇతర నిబంధనలు, షరతులు దిగువ సంతకంచేసిన వారి కార్యాలయంలో కాని లేక అంబర్‌పేట, మున్సిపల్ కార్పొరేషన్ డైరెక్టర్ డిస్పోజల్స్, సూపరింటెండెంట్ అండ్ కెమిస్టు కార్యాలయంలోకాని పనిరోజులలో చూడవచ్చును.

కె. ఎన్. వెంకటాచార్

"సర్దార్ మహల్" చార్మినార్, హైదరాబాద్-2 } ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డైరెక్టర్ డివిజన్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

సికింద్రాబాద్ డివిజన్

నెం: 292-D4/66-8. తేది: 18-3-66

ప్రకటన

విషయం: 1966-67 సం॥ వార్షిక కంటాక్టులు- కంటాక్టుయొక్క కొన్ని అంశములకు టెండర్లు-రిజాల్టు.

వివరం: ప్రకటన నెం: 292-D4/66 తేది: 25-2-66

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్‌కు 1-4-66 నుండి 31-3-67 అనగా 1966-67 ఆర్థిక సంవత్సరానికి దిగువ నుదాహరించిన కొనుగోళ్ళు, సరఫరాల హక్కులకై తిరిగి టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దిగువ సంతకం చేసినవారికి 24-3-66 గురువారం సా॥ 4-0 గం॥ వరకు పంపవచ్చును, ప్రతి టెండరువెంట సంబంధించిన అంశముల కెదురుగా పేర్కొన్నట్టి ధరావతుపైకంను జతపరుచవలెను. వార్షిక కంటాక్టు రు. 1,000/- లోపువున్న యెడల గెలుపొందిన టెండర్‌దారు పూర్తి పైకమును 1-4-66 నుండి ఒకనెలలోపు చెల్లించవలెను.

అవసరమైన అన్ని వివరములు ప్రతి టెండరుకు సంబంధించిన ఇతర నిబంధనలు సికింద్రాబాద్ సర్దార్ పటేల్ రోడ్‌లోని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయంలో పని వేళలలో చూడవచ్చును.

వరుస సంఖ్య	వివరములు	చెల్లించవలసిన ధరావతు పైకం
1.	సికింద్రాబాద్, న్యూ బోయిగూడ, ఇన్‌ఫెక్షియస్ డిసీజస్ హాస్పిటల్‌కు ఆహార సరఫరా.	రు. 200/-
2.	సికింద్రాబాద్, న్యూ బోయిగూడ, మున్సిపల్ కసాయి దుకాణం నుండి అక్షేపణలేని రక్తాన్ని తీసివేయుట.	రు. 50/-
3.	(ఎ) సికింద్రాబాద్ రైల్వేగుడ్స్ యార్డునుండి నెహ్రూనగర్‌లోని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ స్టోర్స్‌కు లేక ఏ ప్రదేశమునకు దూరమునుబట్టి రేట్లు వుండును. సిమెంటు, ఆస్బెస్టు లొగ్గు, జి. ఐ. పైపు లేక ఏ ఐ. స్పెషల్స్ తీసుకొనిపోవుట.	రు. 100/-
	(బి) కవర్స్: కాకాస్టాక్ యార్డు మౌలాలి నుండి లేక అట్టి దానిని మార్చబడిన ప్రదేశములనుండి నెహ్రూనగర్‌లోని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్, కార్యాలయమునకు లేక ఏ ఇతర ప్రదేశమునకు దూరమునుబట్టి రేట్లువుండును ఫ్లీల్ రాడ్స్, బార్స్ నట్స్ బుషర్స్ ఎమ్. ఎస్. షీట్లు, ప్లేట్ల తీసుకొనిపోవుట.	రు. 100/-
	(సి) సికింద్రాబాద్ రైల్వే గుడ్స్ యార్డునుండి నెహ్రూనగర్ లోని మున్సిపల్ స్టోర్స్‌కు ఈ కార్యాలయంచే నప్పగియింపబడు వీల్ బార్ల ద్వారా టన్నుకు తక్కువలేని బరువుగల ఇతర కప్పయిన్మెంట్ల తీసుకొనిపోవుట.	రు. 100/-
4.	సికింద్రాబాద్ హిస్సంగంజ్ మోండాలోని 8 సైకిల్ స్టాండులలో రుసుం వసూలుచేయుహక్కు (1-4-66 నుండి సైకిల్ స్టాండు రుసుము 8 పైసలనుండి 6 పైసలకు పెంచబడింది.)	రు. 600/-
5.	సికింద్రాబాద్, ఇస్లామియా హైస్కూలు వెనుక జార్డు స్టాండ్ నుండి (థాయిబజారి) స్థలం కిరాయ వసూలు హక్కు.	రు 800/-

ఎమ్. ధర్మరాజ్ మాథూర్

18-3-66.

అడిషనల్ కమిషనర్,

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్.

23-3-66 బుధవారం ఉ॥ 12-30 కు ప్రారంభం

ప్రముఖ మల్లయుద్ధ నిపుణుడు దారాసింగ్, మేటినటుడు పృథ్వీరాజ్ కపూర్‌లతో చిత్రీకరించిన మహోజ్వల చారిత్రాత్మక గాథా చిత్రం

ఎన్. సి. ఫిలిమ్స్ సమర్పించు

గుల్షన్ బహార్స్:

"సికందరే ఆజం"

(ఈస్టుమన్ కలర్)

దర్శకత్వం: కేదార్ కపూర్ సంగీతం: హన్సరాజ్ బెహల్ పాటలు: రాజేంద్రకృష్ణ

తా: పృథ్వీరాజ్, దారాసింగ్, ముంతాజ్, వీణ, ప్రేమ్‌ఛోప్రా, తిలక్ తివారి, విజయలక్ష్మి, మురాద్, సోహాగర్ సింగ్, ప్రేమ్‌నాథ్.

రాయల్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

మార్చి 23 నుండి 27 వరకు ప్రతిరోజు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

మరియు సౌదియా బోరంగాబాద్ విజయ లాహూర్ తిరంబాజ్ గుల్బర్గా

25-3-66 శుక్రవారం సా॥ 3-30కు గొప్ప విడుదల

చాముండీ పిక్చర్స్ సమర్పించు:

భక్త కనకదాసు

శ్రీ వెంకటేశ్వర మాహాత్మ్యం

(తెలుగు)

దర్శకత్వం: వై. ఆర్. స్వామి సంగీతం: ఘంటసాల, జానకి

తా: కృష్ణకుమారి, రాజ్‌కుమార్, ఉదయకుమార్, రీటా.

కమల్-హైదరాబాద్ మినర్వా-సికింద్రాబాద్

మార్చి 25 శుక్రవారం 3 ఆటలు: 3-30, 6-30, 9-30

-శ్రీనివాస పిక్చర్స్ రిలీజ్

ఉగాది ఆకర్షణ

23-3-66 బుధవారం ఉ॥ 11-00 గంటలకు విడుదల

వాయకీబాయక పాత్రలలో మీ అభిమాన అందాల సుందరి బి. సరోజాదేవి శకుంతలగా ప్రేమపాత్రుడు ఎన్. టి. రామారావు దుష్యంతుడుగా నటించిన విశిష్ట చిత్రం.

రాజ్యం ప్రొడక్షన్స్ **శకుంతల** తెలుగు

నిర్మాతలు: శ్రీధరరావు, లక్ష్మీరాజ్యం దర్శకుడు: కె. కామేశ్వరరావు సంగీతం: ఘంటసాల సంభాషణలు: సముద్రాల

తా: ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, పద్మశ్రీ, నాగయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ముక్కామల, గీతాంజలి, శారద, జి. వి. సరోజ, విర్మల.

ప్రభాత్ * సాగర్ * రాజేశ్వర్

హైదరాబాద్ హైదరాబాద్ సికింద్రాబాద్

మార్చి 28 నుండి 27 వరకు రోజూ 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

మరియు రాజరాజేశ్వరి-వరంగల్ రమేష్-నిజామాబాద్

సరోజినీదేవి హరికథా కాలక్షేపానికి శ్రీయుతులు

శ్రీమతి సాలూరి సరోజినీదేవి హరికథా కాలక్షేపానికి శ్రీయుతులు ఎం. పురుషోత్తమాచారి (వైలెన్), శ్రీ బి. సుబ్బరామ శాస్త్రి (మృదంగము) వాయించారు.

సాయంత్రము శ్రీ మాస్టర్ విశ్వం గాత్రకచేరీ జరిగింది. ధ్వన్యనుకరణ పారీణ శ్రీ వేరెళ్ళ, వేణూ మాధవ్ తమ ధ్వని అనుకరణ ప్రదర్శన కావించారు.

ఈ సమావేశానికి శ్రీ సముద్రాల రాఘవాచారిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ కంచర్ల అంజనేయదాసు హరికథా కాలక్షేపముతో సమాప్తమైనది

పౌరాణిక చిత్రాల నిర్మాణంతోనే దేశ, విదేశాలలో సహితం సినిమా పరిశ్రమ ప్రారంభించబడిందని చిత్ర ప్రదర్శనల ద్వారా ప్రజలలో మంచయినా చెడయినా వ్యాప్తిచెందుతునా యని, ఒక చిత్రానికి రచన చేసేటప్పుడు దేశకాలపరిస్థితుల అవగాహన చేసుకొని రచించాలని, అలా కాకుంటే చిత్రాలు విజయవంతము కాజాలవని ప్రముఖ సినీమారచయిత శ్రీమాన్ సముద్రాల రాఘవాచార్య అరవవాటిసాహిత్య సభలను తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతల వెల్లడిస్తూ అన్నారు.

ఈ సమావేశానికి శ్రీ గోవర్ధనం, నరసింహాచార్యులు అధ్యక్షత వహించారు.

సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ కె. వి. నరసింహారావు సభలను ప్రారంభించారు.

శ్రీ కె. పురుషోత్తమరెడ్డి స్వాగతం చెప్పుతూ "ఆధ్యాత్మిక ప్రబోధమునకు సినిమాపరిశ్రమ చాలా ఉపయోగపడుతుందని ఇలాంటి ప్రబోధ రచయితలయిన శ్రీ రాఘవాచారిగారిని ఈ సభలో సత్కరించటం అందరికి ఆనందదాయకమైనదన్నారు.

శ్రీ టి. వై. నరసింహాచారు (జనధర్మ సంపాదకులు) శ్రీ రాఘవాచార్యగారి రచనా విశిష్టతను, వారి పరిచయాన్ని సభికులకు వెల్లడించారు.

శ్రీ సముద్రాల రాఘవాచార్య తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

రామాయణ ఇతివృత్తముగా చిత్ర రచన చేయవలసి వచ్చినప్పుడు ఏ యే ప్రాంతాలలో రామాయణమునకు సంబంధించిన రచయితల రచనలపరిశీలించి నాము చిత్రరచన కొనసాగిస్తూంటామని ఉదాహరణకు రావణుడు సీతను అపహరించుకుపోయిన గాథలు ఒక ప్రాంతములో రావణాసురుడు సీతను ఎత్తుకుపోయాడని, మరొక ప్రాంతంలో భూమిని పెకిలించుకపోయాడని, యింకొక ప్రాంతంలో రావణుడు అసలు సీతను అపహరించలేదని, అగ్నిహోత్రుడు అసలు సీతను దాచి, మాయ సీతను ఇచ్చాడని సీత అగ్నిహోత్రప్రవేశంలో మాయ సీతకు బదులు పవిత్రమయిన సీత రాముని కి అగ్నిహోత్రుడు ప్రసాదించాడనీ, ఇందులో దేశకాల పాత్రలకు అనుగుణ్యమైనవాటనే గ్రహించి రచన కొనసాగించాలన్నారు-

శ్రీ అగర సన్యనారాయణ శాస్త్రి (గీతా సాంఖ్యయోగము) శ్రీ దాశరథి వెంకటాచార్యులు సంసారసామాన్యము గురించి ప్రసంగించారు.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రత్యేకమైన పాటలు

"అచ్ఛోంకో బురా సాథీ కర్ బా దునియాకి పురానీ ఆదత్ హై"

"జరా సి బాత్ థి ఏలాదో ఖఫా మై అయా దేఖ్ కె యైసా రంగ్"

"అపనీ ఖుషీ కా మలయ్ జిన్ కో సే అంచ్ అతిహై దిల్ కో గర్ మాతి హై ఇక్ వాక్ కో ఖడ్ కాతి హై"

మరియు 7 పాటలు గలవు.

కల్పనాలోక్:

"కాజల్"

(ఈస్టుమన్ కలర్)



తా: మీనాకుమారి, రాజ్‌కుమార్, ధర్మేంద్ర, పద్మిని, శైలేష్‌కుమార్, దుర్గాఖోటె, జాగిర్దార్, తిజారి ముంతాజ్, హెలెన్ మరియు మహమూద్.

నిర్మాత: పన్నాలాల్ మహేశ్వరి దర్శకత్వం: రామ్ మహేశ్వరి

సంగీతం: రవి పాటలు: సాహిర్

లిబర్టీ-హైదరాబాద్ ప్రకాష్ (ముగల్‌హాట్), హైదరాబాద్ మినర్వా-సికింద్రాబాద్

నేడు 4 ఆటలు: ఉ॥ 11-30, 3-00, 6-15, 9-30

ప్రేక్షకులకు గమనిక: అనన్యమైనదంతంగా వున్నందువల్ల లిబర్టీ ప్రకాష్‌లలో రేపటినుండి 4 ఆటలు ప్రదర్శించబడును.

ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి

కాంప్లిమెంటరీలు పూర్తిగా రద్దు చేయబడినవి

—హేమ ఫిలిమ్స్ ఎక్స్ఛేంజ్ (బెంగుళూరు) ధనలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్

Eidted printed andpublished by N. Narothama Reddy M. A. for theGolkonda publications, Ltd At Golkonda printing press Hyderabad(A.p.)